Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 262 విశాఖపట్నం, 03 ఆగస్టు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సూక్ష్మ సేద్య పథకాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబునాయుడి ఆలోచనా విధానం మారింది. గతంలో సంక్షేమ పథకాలకన్నా అభివృద్ధి పనులకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. ఇప్పుడు మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను కూడా సమాంతరంగా అమలు చేస్తానని ప్రకటించారు. అందుకు తగ్గట్లుగా కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా పథకాలను ప్రకటించుకుంటూ వస్తున్నారు. ఇప్పటికే పెంచిన పింఛన్లు ఇవ్వడంతోపాటు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించనున్నారు.

తమ వాటాను రైతులు చెల్లిస్తే ఈ పథకాల కోవలో తాజాగా రైతు లకు సంబంధించి మరో పథకం చేరింది. సూక్ష్మ సేద్య పథకాన్ని (డ్రిప్ ఇరిగేషన్) శుక్రవారం నుంచే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. దీని ప్రకారం రైతులు తమ వాటాను చెల్లిస్తే మిగతా పరికరా లను ప్రభుత్వమే వివిధ కంపెనీల ద్వారా అందజేస్తుంది. అందుకు సం బంధించిన ఖర్చులను తానే పెట్టుకుంటుంది. ఉద్యాన రంగాన్ని ప్రోత్స హించాలని, అవసరం ఉన్న ప్రతి రైతుకు దీన్ని అమలు చేయాలని చం ద్రబాబు ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు.

**ఏడున్నర లక్షల ఎకరాల్లో**

రెండున్నర లక్షల ఎకరాల్లో దీన్ని అమలు చేయాలని అధికారులు భావించగా చంద్రబాబు మాత్రం ఏడున్నర లక్షల ఎకరాలకు పెంచారు. పరికరాలు సరఫరా చేసే కంపెనీలకు గత ప్రభుత్వం రూ.1167 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం రూ.175 కోట్లు చెల్లించామని, మిగతా మొత్తాన్ని విడతల వారీగా చెల్లిస్తామని అధికారులు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు నమ్మకముందని, అవసరమైన పరికరాలను వెంటనే అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు.

అమరావతి రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును మరో ఐదు సంవత్సరాలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచింది. గతంలో పది సంవత్సరాలకు ఇస్తామని హామీ ఇవ్వగా, గత ఐదేళ్లు ఎటువంటి పనులు జరగకపోవడంతో మరో ఐదు సంవత్సరాలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఎలక్టోరల్ బాండ్లపై సిట్ విచారణకు సుప్రీం తిరస్కరణ



న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లపై సిట్ విచారణను శుక్రవారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎలక్టోరల్ బాండ్ల జారీని సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో నిలిపివేయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎలక్టోరల్ బాండ్లపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది.

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని ధర్మాసనం తెలిపింది. నల్లధనాన్ని అరికట్టేందుకు ఇదొక్కటే మార్గం కాదని, ఆ కారణంతో సహ చట్టాన్ని ఉల్లంఘించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. విరాళాలు ఇచ్చిన పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లం ఘించినట్లు అవుతుందని తెలిపింది.

ఎన్నికల బాండ్లు ఒక ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లభ్యమవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రంలోని అధికార భాజపా ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయితే, రాజకీయ పార్టీలు తాము స్వీకరించిన విరాళాల గురించి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం-2017 సవరణ చేసింది. దాంతో ఎన్నికల బాండ్ల విధానంలో పారదర్శకత లోపించిందని పలువురు విమర్శించారు. ఈ క్రమంలోనే ఈ పథకాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి.

## సభలో మహాభారత కథలు చెప్పడం ఫ్యాషన్‌గా మారింది: లోక్‌సభ స్పీకర్



దిల్లీ: లోక్‌సభ సమావేశల్లో భాగంగా చర్చలు జరుగుతున్న సమయంలో శుక్రవారం స్పీకర్ ఓం బిర్లా ఓ ఎంపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అడగాలనుకున్న విషయాలు నేరుగా అడగాలని, కథలు చెప్పవద్దని చురకలు అంటించారు. సభలో ఒడిశాకు చెందిన భాజపా సభ్యుడు ప్రదీప్ పురోహిత్ కేంద్ర ఆయుష్ మంత్రిని ఓ ఆయుర్వేద కళాశాల గురించి ప్రశ్నిస్తూ, అక్కడి మూలికల చరిత్ర గురించి ప్రస్తావించారు.

దీంతో స్పీకర్ "మీరు మహాభారత కథలు చెప్పకండి.. ప్రశ్నలే అడగండి. ఈ మధ్య సభలో మహాభారతం గురించి చెప్పడం ఫ్యాషనైపోయింది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ చక్రవ్యూహం గురించి ప్రస్తావించారు. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మవ్యూహం'లోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ, వ్యాపార

(మిగతా 2లో)

## అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి: తితిదే ఈవో శ్యామలరావు



తిరుమల: అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దళారీ వ్యవస్థ నిరోధకానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జులైలో 22.33 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీవాణి దర్శన టికెట్లను పరిమితం

(మిగతా 2లో)

## నగరంలో వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్రపరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో గల వీధులు, కాలువలు నిత్యం పరిశుభ్రపరచాలని, రోడ్ల పై, కాలువలలో వ్యర్థాలు లేకుండా చూడాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ లోని 9, 12 వార్డుల పరిధిలోని ఆరిలోవ ప్రాంతంలో ఎర్ని దుర్గానగర్, ఎం.ఎస్.ఎఫ్-2 మరియు ఎస్.కె.ఎం. ఎల్ నగర్ బి.ఆర్.టి.ఎస్ వద్ద గల అన్న క్యాంటీన్ లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పర్యటిస్తూ నగరంలో గల వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్ర పరచాలని, వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని , మలేరియా, డెంగ్యూ, అతిసార వ్యాధులను నియంత్రించుటకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పై ప్రజలకు అవగాహనను కల్పించాలని,చిన్న కాలువలతో పాటు ప్రధాన గెడ్డలలో పూడికలను తొలగించాలని, వర్షాలకు ప్రధాన కాలువలలో కొండల నుండి వచ్చే నీటికి వ్యర్థాలు అడ్డుపడకుండా కాలువలలో గ్రిల్స్ ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లిని, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వారి విధులు, పనివేళలను అడిగి తెలుసుకుని ప్రతి ఇంటి నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా తడి - పొడి వ్యర్థాలను వేరుగా సేకరణ జరగాలని

(మిగతా 2లో)

## యూజీసీ నెట్ రీ-ఎగ్జాం షెడ్యూల్ విడుదల

### ఈసారి సీబీటీ పద్ధతిలో పరీక్షలు



**న్యూఢిల్లీ:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2024 (యూజీసీ- నెట్) పరీక్షలకు సంబంధించిన కొత్త షెడ్యూల్ విడులైంది. తాజా షెడ్యూల్ ప్రకారం యూజీసీ నెట్ పరీక్షలు ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరగనున్నాయి. పేపర్ లీకుల నేపథ్యంలో ఈసారి యూజీసీ నెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) నిర్ణయించింది. ఈ పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులు, ఎగ్జాం సెంటర్ స్లిప్‌లు త్వరలోనే విడుదల కానున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో ఆగస్టు 21, 22, 23, 26, 28, 29, 30, సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు యూజీసీ వెల్లడించింది. మొత్తం 83 సబ్జెక్టుల్లో పరీక్షల నిర్వహణ బాధ్యతను ఎన్టీయేకు యూజీసీ అప్పగించింది.

కాగా జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అవార్డు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రతీయేట రెండు సార్లు యూజీసీ నెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది తొలి విడతలో విడుదల చేసిన నెట్ నోటిఫికేషన్‌కు ఏప్రిల్ 20 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు. దేశ వ్యాప్తంగా దాదాపు 9,08,580 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 18వ తేదీన పెన్ను, పేపర్ విధానంలో పరీక్ష కూడా నిర్వహించారు. మొత్తం 1,200 కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. అయితే పరీక్ష జరిగిన 24 గంటల్లోపే పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో కేంద్ర విద్యాశాఖ ఈ పరీక్షను రద్దు చేసింది. డార్క్ నెట్‌లో యూజీసీ

(మిగతా 2లో)

## విభాగాలను తనిఖీ చేసిన వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పలు విభాగాలను ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని సందర్శించారు. విభాగంలో ఎంహెచ్‌ఆర్‌ఎం సెమిస్టర్ పరీక్ష జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు, పరీక్ష నిర్వహణ విధానం ప్రత్యక్షంగా గమనించారు.

అనంతరం స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించే బాస్కెట్ బాల్ మైదానాన్ని సందర్శించారు. అక్కడ చేయవలసిన ఏర్పాట్లపై సెక్యూరిటీ డీన్ ఆచార్య అరుణ్ కుమార్‌తో చర్చించారు.

ఏయూ న్యాయ కళాశాలలో తరగతులు జరుగుతున్న విధానాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.

(మిగతా 2లో)

## ఎస్సీ ఎస్టీల వర్గీకరణతో ఎంతో మేలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ ఎస్టీల వర్గీకరణ అవసరమే అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గని రెడ్డి రాకేష్ చంద్ర ఆధ్వర్యంలో లాసన్స్ బే కాలనీలో గల బీజేపీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అలాగే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేశారు.

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా, విశాఖ జిల్లా అధ్యక్షుడు గనిరెడ్డి రాకేష్ చంద్ర మాట్లాడారు. గత 30 ఏళ్లుగా చేసిన పోరాటం ఫలించింది అన్నారు. ప్రధాని మోడీ మద్దతు కారణంగానే తమ పోరాటం ఫలించింది అన్నారు. ప్రతి పక్ష హెూదా లేని వారు కూడా తాము కూడా వర్గీకరణకు మద్దతు ఇచ్చాము అని ప్రగల్భాలు పలికారు అని విమర్శించారు. వర్గీకరణ 59 ఉప కులాలకు ఉపయోగ పడుతుంది అన్నారు. బీజేపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ మాట్లాడుతూ, వర్గీకరణ అంటే 53 ఉప కులాల మధ్య గొడవ కాదు అన్నారు. ఎస్సిలంతా ఐకమత్యంగా తీర్పు ను స్వీకరించి ముందుకు వెళ్ళాలి . సామాజిక న్యాయం జరిగింది. మండల కమిషనర్ తీర్పు తరువాత ఇదే అతి పెద్ద తీర్పు అన్నారు. 1970 అసెంబ్లీ లో వర్గీకరణ కోసం బీజేపీ తొలిసారిగా గళం ఎత్తి ది. ఉద్యోగ, విద్యా, ప్రమోషన్ లో అన్యాయం కి వ్యతిరేకంగా పోరాటం జరిగింది. మందా కృష్ణ మాదిగ పోరాటం ప్రారంభించారు. 1978 నుంచి 2024 ఎన్నికల వరకు బీజేపీ ప్రతి ఎన్నికల మేని ఫెస్టో లో వర్గీకరణ కు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు అని గుర్తు చేశారు. వివక్ష చరమ గీతం. అందరి అమీద యోగ్యంతో వర్గీకరణ అమలు చేయాలని కోరారు. అందెకర్ అంబేద్కర్ చెప్పినట్టుగా సామాజిక న్యాయం అందడం లేదు అని విచారం వ్యక్తం చేశారు. ఉప కులాల విభజన కు గత కమిషన్లు చేసిన సిఫార్సులు అమలు చేయాలని కోరారు. అట్టడుగు వర్గాల ప్రజలు కి కూడా న్యాయం చేసే లా సుప్రీం కోర్టు తీర్పు దోహదం చేస్తుంది అన్నారు. ప్రధాని మోడీ కి ధన్య వాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆత్మ సాంతిస్తుంది అన్నారు. వర్గీకరణ ద్వారా అట్టడుగు ఉప కులాలకు న్యాయం జరుగుతుంది.

బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## సభలో మహాభారత కథలు చెప్పడం ఫ్యాషన్‌గా మారింది: లోక్‌సభ స్పీకర్

గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే కేంద్ర బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశాన్ని బంధించిన చక్రవ్యూహం వెనుక మూడు శక్తులు ఉన్నాయన్నారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తి కాగా, దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ రెండోదని తెలిపారు. రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా రాహుల్ అభివర్ణించారు. ఇవి దేశాన్ని విధ్వంసం చేస్తున్నాయని దుయ్యబట్టారు.

భాజపాకు చెందిన అనురాగ్ ఠాకూర్ రాహుల్ గాంధీపై ఎదురు దాడికి దిగారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దేశంపై అనేక చక్ర వ్యూహాలు వేసింది. మొదటిది దేశ విభజన, రెండోది చైనాకు బహుమతి, మూడోది ఎమర్జెన్సీ విధింపు, నాల్గోది బోఫోర్స్ కుంభకోణం, సిక్కు అల్లర్లు, ఐదోది సనాతన మతానికి వ్యతిరేకంగా ప్రచారాలు చేయడం, ఆరోది దేశ సంస్కృతీ సంప్రదాయాలను దెబ్బ తీయడం..ఈ చక్ర వ్యూహం నుంచి దేశాన్ని మోదీ బయటకు తీశారు" అంటూ విమర్శలు గుప్పించారు.

## అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి: తితిదే ఈవో శ్యామలరావు

చేశామన్నారు. శ్రీవాణి దర్శన టికెట్లు రోజుకు వెయ్యి మాత్రమే జారీ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో సర్వదర్శన టోకెన్లు నెలకు 1.07 లక్షలు జారీ చేసేవారని పేర్కొన్నారు. జులైలో 1.47 లక్షల సర్వదర్శన టోకెన్లు జారీ చేశామన్నారు.

## నగరంలో వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్రపరచండి

సహాయక వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌ను కమిషనర్ ఆదేశించారు.

తదుపరి ఎం.ఎస్.ఎఫ్-2ను సందర్శించి క్లోజ్డ్ కంపార్ట్ సిస్టమ్ పనితీరును పరిశీలించారు. క్లాప్ వాహనాల ద్వారా వచ్చిన వ్యర్థాలను నేలపై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుందని, అందుకు ప్రత్యేకమైన పరదా పై వేసి వ్యర్థాలను నిల్వ ఉంచకుండా ఏ రోజు వ్యర్థాలు ఆ రోజే కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్ ఆదేశించారు. కాంపాక్ట్ బిన్నులు ఎన్ని ఉన్నాయి? రోజుకుఎన్ని ట్రిప్పులు ద్వారా వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని సహాయ వైద్యాధికారిని కమిషనర్ ఆరా తీశారు.

అనంతరం ఎస్.కె.ఎం.ఎల్ నగర్ లోని అన్న క్యాంటీన్, 9వ వార్డు బి.ఆర్.టి.ఎస్ సర్వీస్ రోడ్డు వద్ద అన్నా నగర్ లోని అన్న క్యాంటీన్ లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షణ రాజును కమిషనర్ ఆదేశించారు .

ఈ పర్యటనలో కార్యనిర్వాహ ఇంజనీరు శాంతిరాజు, ఏ.ఎం.ఓ.హెచ్ కిరణ్, సహాయక ఇంజనీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ నెట్ రీ-ఎగ్జాం షెడ్యూల్ విడుదల

నెట్‌కు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు ప్రత్యక్షమైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో నెట్ పరీక్షను రద్దు చేసిన యూజీసీ, మరోమారు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈసారి ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది.

పరీక్ష తేదీల విడుదలతో పాటు, ఎన్టీయే హెల్ప్‌లైన్ నంబర్‌లను కూడా విడుదల చేసింది. NTA NET 2024 జూన్ పరీక్షకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే 011-40759000 లేదా ఇమెయిల్ %ugcnet@nta.ac.in% ని సంప్రదించవచ్చని పేర్కొంది. యూజీసీ నెట్ పరీక్షలో మొత్తం రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు, పేపర్ 2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయిస్తారు. పరీక్ష మొత్తం 3 గంటల వ్యవధిలో జరుగుతుంది.

## విభాగాలను తనిఖీ చేసిన వీసీ

విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా..సమయ పాలన పాటిస్తున్నారా.... విభాగంలో, తరగతి గదిలో, కళాశాలలో, హాస్టల్‌లో ఎటువంటి సమస్య ఉన్నా నాకు చెప్పండి అంటూ విద్యార్థులను అడిగారు. విద్యార్థులకు చిన్న ఇబ్బంది ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని విద్యార్థులు సమాధానమిచ్చారు. వీసీ వెంట ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.సీతామణిక్యం, ఏ.నరసింహా రావు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీల వర్గీకరణతో ఎంతో మేలు

కార్యదర్శి కనితి విజయ లక్ష్మి, మాట్లాడుతూ, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలి అన్న ఆలోచనతోనే అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కోడూరి సంజీవ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చార్లెస్ మాధవి లత, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శులు జామి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరపల్లి హర్షద్ (బాబీ), జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ బాబు, ఎండ అప్పారావు, ఆతవ దేముడు బాబు, జిల్లా కార్యదర్శి కల్యాణి, అనకాపల్లి ఇంఛార్జి ఎస్ వి ఎస్ ప్రకాశ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అనకాపల్లి జిల్లా వైయస్ ఆర్ సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్. **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

## సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యేషు ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో శ్రావణ సఖి-3 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ



ఈరోజు వెంకోజీపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యేషు ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో శ్రావణ సఖి -3 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర వ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపునులైన మహిళలు, సంఘసేవకులు తో పాటు జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ క్యాన్సర్ పేషంట్స్ కు ఆర్థిక సహాయం చేయడం, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనవంతు సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రివర్యులు , భీమిలి ఎమ్మెల్యే పెద్దలు గంటా శ్రీనివాస్, ఇందు, లక్ష్మి, కీర్తి దేవ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు..

అనంతరం జనసేన పార్టీ శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో పలు అర్జీల ను స్వీకరించారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు ఎమ్మెల్యే గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారికిఅభ్యర్థన

(ఎ) ప్రధాన మంత్రి కింద లబ్ధిదారుల వివరాలు ఆవాస్ ఆంధ్రప్రదేశ్‌లో యోజన-గ్రామీన్ (PMAY-G), జిల్లాల వారీగా

(బి) గత మూడు సంవత్సరాలలో రాష్ట్రానికి మంజూరైన, కేటాయించిన నిధులు

(సి) గత మూడు సంవత్సరాలలో పథకం కింద ఇళ్లు కేటాయించిన లబ్ధిదారుల సంఖ్య

(డి) వారి ఇళ్ల నిర్మాణానికి ఇంకా నిధులు అందని అర్హులైన లబ్ధిదారుల సంఖ్య

(ఇ) మంజూరైన నిధులను రాష్ట్రానికి విడుదల చేసే కాల వ్యవధి ?

సమాధానం

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి

(డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని)

(a ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2,46,430 ఇళ్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 2,46,426 ఇళ్లు మంజూరు అయ్యాయి. 76,905 ఇళ్లు పూర్తయ్యాయి. లబ్ధిదారుల వివరాలను ప్రోగ్రామ్ వెబ్‌సైట్- www.pmayg.nic.in—- AwaasSoft—-Reports—- లో లక్ష్య ఆర్థిక సంవత్సర గృహాల పురోగతిని చూడవచ్చు.

(బి): గత మూడు సంవత్సరాలలో (FY 2021-22 నుంచి FY 2023-24 వరకు), రాష్ట్రానికి PMAY-G కింద కేంద్ర వాటాగా రూ .1079.03 కోట్లు కేటాయించి, రూ.269.76 కోట్లు విడుదల చేశారు. ఇంకా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ .815.61 కోట్లు కేటాయించారు.

(సి): గత మూడు సంవత్సరాలలో ( అంటే 2021-22 నుంచి 2023-24 వరకు) 1 ,78,906 గృహాలు రాష్ట్ర లబ్ధిదారులకు మంజూరు అయ్యాయి.

(డి): PMAY-G కింద గృహాలు మంజూరు ఐన 2,46,426 మంది లబ్ధిదారులలో , 1,79,900 మంది లబ్ధిదారులకు PMAY-G కింద మొదటి విడత గృహాలు విడుదల చేశారు, 76,905 గృహాలు పూర్తయ్యాయి. ఇలా ఇప్పటి వరకు వాయిదాలు విడుదల చేయని 66,526 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది. అలాగే, పథకం మార్గదర్శకాలలో పేర్కొన్న షరతుల ప్రకారం, 1 ,02,995 మంది లబ్ధిదారులకు (ఇప్పటికే మొదటి విడత పొందిన వారు) తదుపరి వాయిదాలకు (2వ విడత నుంచి) నిధులు విడుదల చేయాలి .

(ఇ): ఇంకా అమలు కాని పెండింగ్ ఇళ్ల కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన PMAY-G కింద కేంద్ర సహాయం 815.61 కోట్లు. ఈ నిధి విడుదల అనేది SNA ఖాతా నుంచి రాష్ట్ర నిధుల వినియోగం, SNA ఖాతాలోకి రాష్ట్ర వాటా విడుదల, వినియోగ ధృవీకరణ పత్రం సమర్పించడం వ్యయ శాఖ తన మార్గదర్శకాలలో పేర్కొన్న స్థాయి వరకు వినియోగంపై ఆధారపడి ఉంటుంది. ఎప్పటికప్పుడు. రాష్ట్ర మంత్రిత్వ శాఖకు పూర్తి ప్రతిపాదనను సపోర్టింగ్ డాక్యుమెంట్లతో సమర్పించిన తర్వాత నిధులు రాష్ట్రానికి విడుదల అవుతాయి. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ప్రతిపాదన ఏదీ పెండింగ్‌లో లేదు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు శుక్రవారం జిల్లా ఎస్పీ దీపికాపాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని వారిలో అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్,ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సేవాసమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు,నటభూషణ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడా అప్పారావు, సామాజిక నాయకులు నాగేశ్వరరావు చౌదరి, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు మాట్లాడుతూ చట్టం దృష్టిలో పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరూ సమానమే అని భావం కల్పించాలని నేరం చేసిన వారు ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు విశిష్ట కృషి చేయవలసిందిగా ఎస్పీని కోరడం జరిగిందని తెలిపారు.అనకాపల్లి జిల్లాలోలా అండ్ ఆర్డర్ పరిరక్షణకు ప్రజాసంఘాల ఐక్యవేదిక తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# అక్రమ క్వారీలపై చర్యలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీతానగరం మండలం నిడగల్లు, ఇప్పలవలస లో నడుస్తున్న క్వారీని మైనింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. క్వారీకి ఎటువంటి అనుమతులు లేకుండా నడవడంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కాలుష్య ఇబ్బంది ఉన్నట్లు గుర్తించారు ప్రజల సంక్షేమం ఆరోగ్యం ప్రధానమని అనుమతులు లేని క్వారీలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రతి క్వారీ నిబంధన మేరకు నడపాలని చుట్టుపక్కల ప్రజలకు ఆరోగ్య సమస్యలకు తావివ్వకుండా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక గవర్నర్ పై సీఎం సిద్ధరామయ్య ఎదురుదాడి

మైసూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) ఇళ్ల స్థలాల కేటాయింపు వ్యవహారంలో రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తనకు షోకాజ్ నోటీసులు పంపడం పట్ల సీఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. గవర్నర్ కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యారని, రాజ్ భవన్ ను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.

సిద్ధరామయ్య నేడు మైసూరు ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడుతూ, "ఇలాంటి వాటికి నేనెందుకు భయపడాలి? తప్పు చేస్తే కదా నేను భయపడాలి? ముడా వ్యవహారంలోనే నేను ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదు. బహుశా ఈ వ్యవహారంలో విపక్షనేత ఆర్.అశోక భయపడాలి" అని వ్యాఖ్యానించారు. గవర్నర్ షోకాజ్ నోటీసులు పంపడంతో ముఖ్యమంత్రి వణికిపోతున్నారని విపక్ష నేత అశోక వ్యాఖ్యానించడంపై సిద్ధరామయ్య పైవిధంగా స్పందించారు.

కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మాజీ మంత్రులు శశికళ జోలే, మురుగేశ్ నిరానీ, జనార్దనరెడ్డి వంటి వారిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, వారిపై ఫిర్యాదులు గవర్నర్ కార్యాలయంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. రాజ్ భవన్ ను కేంద్రం ఏ విధంగా ఉపయోగించుకుంటుందో చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు.

పంచాంగం

శనివారం 03 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చతుర్దశి ప. 03.20 |
| నక్షత్రం | : పునర్వసు ప. 12.54 |
| వర్జ్యం | : రా. 09.14 ల 10.53 |

## వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు అరెస్ట్

**విజయవాడ:** కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరో అనుచరుడు రమేశ్‌ను నిన్న రాత్రి అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీని 71వ ముద్దాయిగా పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో 18 మందిని అరెస్టు చేశారు. దాడిలో వంశీ నేరుగా పాల్గొనకపోయినా.. ఎమ్మెల్యే హోదాలో ఆయన ప్రోద్బలంతోనే వైకాపా మూకలు విధ్వంసం సృష్టించాయనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్, గన్నవరం తదితర ప్రాంతాల్లో వంశీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

మొన్నటి వరకు వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండడం, దాదాపుగా వంశీ సొంత మనుషులుగా చెలామణి అయిన పోలీసులే కీలక స్థానాల్లో ఉండడంతో ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంశీ అరాచకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. తెదేపా కార్యాలయంపై దాడికి కారకులపై చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు గత నెల 9న బాపులపాడు ఎంపీపీ నగేష్ సహా 15 మందిని, తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేశారు. మిగతావారు పరారీలో ఉన్నారు.

## రాగి కాయిన్‌కు అద్భుత శక్తుల పేరిట మోసం

**ప్రహ్లాదపురం(వేపగుంట):** మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసినా కొందరు అత్యాశకుపోయి నట్టేట మునిగిపోతున్నారు. తప్పు చేసి నష్టపోవడమే కాకుండా దానికి మరో తప్పుని నెత్తిన వేసుకునే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. విశాఖలోని గోపాలపట్నంలో జరిగిన సంఘటనే ఇందుకు ఉదాహరణ. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోపాలపట్నం కొత్తపాలేనికి చెందిన అయితంశెట్టి తాతయ్యలు అలియాస్ రవి, అజంతా పార్కుకు చెందిన అజయ్‌లతో పాటు విజయనగరానికి చెందిన మరో వ్యక్తికి తెలంగాణలోని కొత్తగూడేనికి చెందిన గుత్తుల నారాయణరావుతో ఇటీవల పరిచయం ఏర్పడింది. తన వద్ద రాజుల కాలం నాటి రాగి కాయిన్ ఉందని దానికి అద్భుత శక్తులు వచ్చేలా చేస్తానని నారాయణరావు చెప్పాడు. అందుకు కొన్ని రసాయనాలు కొనాలని నమ్మబలికి వారి వద్ద నుంచి రూ.1.75 లక్షలు వసూలు చేశాడు. ఆ మేరకు ప్రహ్లాదపురంలో ఓ అపార్ట్‌మెంట్‌లో గదిని తీసుకుని రాగి కాయిన్‌కు రసాయనాలు పూసి శక్తులు వచ్చేందుకు పూజలు చేయడం జులై 16వ తేదీన నారాయణరావు ప్రారంభించాడు. రోజులు గడుస్తున్నా ఎటువంటి శక్తులు రాలేదు. ఈ ప్రక్రియ పూర్తి చేసేంత వరకు ఇక్కడ నుంచి కదలడానికి వీల్లేదని రవి, అజయ్‌లు తేల్చి చెప్పేశారు. దీంతో నారాయణరావు తనను ఇక్కడ బంధించేశారని ఫోన్ ద్వారా తన కుమారునికి తెలిపాడు. ఈ మేరకు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలికి వెళ్లి వివరాలు సేకరించారు. ఆ ప్రాంతం గోపాలపట్నం పోలీసుస్టేషన్ పరిధిలో ఉండడంతో కేసును సీఐ సురేశ్‌కు అప్పగించారు. ఈ మోసంలో మరిన్ని వివరాలు రాబట్టేలా విచారణ చేపడుతున్నారు.

## తాళం వేసిన ఇళ్లలో చోరీ

**సింధియా, అక్కిరెడ్డిపాలెం:** గాజువాక, విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో రెండు చోట్ల తాళం వేసిన ఇళ్లలో చోరీలు జరగడంతో నివాసితులు భయాందోళన చెందుతున్నారు. ఆయా ఘటనలపై గురువారం పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలివి.

పారిశ్రామిక ప్రాంతం జనతా కాలనీలో నివాసం ఉంటున్న ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు రమేష్ నాయుడు బుధవారం రాత్రి 10.30 గంటలకు కింది అంతస్తులో గదులకు తాళాలు వేసి, కుటుంబ సభ్యులతో కలిసి పైఅంతస్తులో నిద్రపోయారు. గురువారం ఉదయం 5.40 గంటలకు కింది అంతస్తులోకి రాగా... గదుల తలుపులు తెరిచి ఉండడంతో పాటు, బీరువాలోని 48 తులాల బంగారు ఆభరణాలు, రూ.1.50 లక్షల నగదు మాయమయ్యాయి. బాధితుల సమాచారంతో మల్కాపురం నేరవిభాగం పోలీసులు, క్లూస్‌టీమ్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలు సేకరించారు. క్లూస్‌టీమ్ సీఐ త్రివేణి, మల్కాపురం ఎస్సై ఎంవీ.రమణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మింది గ్రామంలో చోరీ

జింక్ కర్మాగారంలో పని చేసిన విశ్రాంత ఉద్యోగి ఈటి వెంకటరావు(68), తన భార్య భాగ్యలక్ష్మితో కలిసి జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారు రెండు రోజుల కిందట ఇంటికి తాళాలు వేసి, విజయవాడలో ఉంటున్న కుమారుడు నాగభరత్ ఇంటికి వెళ్లారు. అయితే గురువారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో పని మనిషి వెంటనే యజమానికి సమాచారం అందించింది. దీంతో నగర పరిధిలో నివాసం ఉంటున్న వెంకటరావు కుమార్తె వచ్చి పరిశీలించగా..బీరువాలోని సుమారు రెండున్నర తులాల బంగారం, పది తులాల వెండి మాయమైనట్టు గుర్తించారు. బాధితుల ఫిర్యాదుతో ఏసీపీ శ్యామలరావు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మన్మథరావు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 03-08-2024


## కొన్ని విషయాలు తెలుసుకోవాలి

తెలిసాక మనం ఏమి చేయగలం అన్నది ఆలోచించాలి..

ఆలోచన చేసాక ఆచరణలో పెట్టగలగాలి.

"మళ్లీ కవిగానే పుడతా....! తెలుగు దేశంలో మాత్రం కాదు!!

ఈ మాటలు అన్నది ఎవరో సాధారణ వ్యక్తి కాదు. ప్రముఖ నటుడు, కవి, రచయిత, అన్నింటికీ మించి ఓ భాషాభిమాని. ఆయనే తనికెళ్ల భరణి.

ఇంత కఠినమైన మాట ఎందుకు అన్నారు. అంత ఆవేదన చెందాల్సిన అవసరం ఏమిటో... ఆయన మాటల్లోనే..!

అనవసరంగా అక్షరాలు వాడడం దేశద్రోహం కంటే నేరం" అని చలంగారన్నారు. ఆ మాట నాపై ప్రభావం చూపించిందేమో. మహాభారతాన్ని కూడా మాటల్లేకుండా తీయగలను అనే నమ్మకం నాది.

వచ్చే జన్మలోనూ కవిగానే పుట్టాలన్న ఆశ నాది. కానీ తెలుగు దేశంలో మాత్రం పుట్టకూడదు. ఎందుకంటే సాహిత్యం పట్ల, సంస్కృతి పట్ల ఇంత అనాదరణ అరుచి, నిర్లక్ష్యం ఎక్కడా లేదు. హరికథా పితామహుడు నారాయణదాసు పుట్టినింట్లో ఆయన మునిమనవడు కాఫీపొడి దుకాణం పెట్టాడు.

అది ఏ రాజకీయ నాయకుడికీ పట్టదు.

గురజాడ బంగారు కళ్లద్దాలు, ఆయన జాతకం భద్రపరిచే నాథుడు లేడు. సుబ్రమణ్య భారతి అనగానే....తమిళ తంబీలు లేచి నిలబడతారు.

ఇక్కడ శ్రీశ్రీ అంటే..... 'అల్లూరి సీతారామరాజులో పాటలు రాశాడు... ఆయనేనా?' అని అడుగుతారు. మనకు అంతే తెలుసు.

కవులు బతికుండగానే చస్తారు. చచ్చాక బతుకుతారు. బమ్మెర పోతన, దాశరథి రంగాచార్య.... వీళ్లను మించినోళ్లున్నారా? కానీ వాళ్లెవరో మనకు తెలీదు. త్యాగరాజు పరాయి రాష్ట్రం వెళ్లి సమాధి అయ్యారు. ఇక్కడుంటే త్యాగరాజుకే కాదు. ఆయన సంగీతానికే సమాధి కట్టేసేవారు. తమిళనాడులో జరిగినట్టు త్యాగరాజు ఉత్సవాలు ఇక్కడ జరగవు. అసలు ఆయనెవరో ఇక్కడెవరికీ తెలీదు. వేరే భాషల్లో వేరే సంస్కృతులంటే మనకు చాలా ఇష్టం. ప్యాంటు, షర్టులు వేసుకొని తిరుగుతాం. చిదంబరం చూడండి. పార్లమెంటుకు కూడా పంచె కట్టుకునే వెళ్తారు.

తెలుగుకు ఆ శక్తి ఉంది..! అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హైదరాబాదు వచ్చినప్పుడు నగరంలో ఉన్న తెలుగు రచయితల్ని పిలిపించి ఓ చిన్న సమావేశం ఏర్పాటు చేశారు. అందులో ఓ రచయిత "తెలుగు భాష నాశనం అయిపోతుందని భయంగా ఉంది సార్" అని ఆవేదన వ్యక్తం చేశారట.

"తెలుగు భాషకు ఏమీ కాదు. ఎందుకంటే తనను తాను బతికించుకోగల శక్తి తెలుగుకి ఉంది." అన్నారట పీవీ.

అవును... తెలుగు చావదు. దాన్నెవరూ చంపలేరు. తెలుగులో ఇంత మాధుర్యం ఉంది అంటూ ఉద్యమస్థాయిలో ప్రచారం చేయాలి. ఆ రోజుల కోసం ఎదురుచూద్దాం"

ఇది భరణి ఆవేదన మాత్రమే కాదు. ప్రతి రచయితది కూడా. నిజమే భరణి అన్నట్లుగా తెలుగును ఎవరో బయటి వాళ్లు వచ్చి చంపలేరు. మన తెలుగు వాళ్లే చంపుతున్నారు. నిజమే.... చిన్నపిల్లలు అమ్మ-నాన్న అని పిలిస్తే అదేదో పెద్ద తప్పు అన్నట్లుగా వాళ్లను చూసి మమ్మీ-డాడీ అని పిలవమని మనమే వాళ్లకు సూచిస్తున్నాం. ఇప్పటి తరం పిల్లలకు కనీసం తెలుగు దినపత్రిక చదవటం కూడా సరిగ్గా రాదు. ఇక తెలుగు రాయటం అంటారా....

అబ్బో అదో బ్రహ్మ విద్య. ఓ సినిమాలో చెప్పినట్టు... దెబ్బ తగిలితే అమ్మా అనడం మానేసి... షిట్ అనే అశుద్దాన్ని పలుకుతున్నాం.

మారాలి.... మనం మారాలి. మన ఆలోచన మారాలి. మన పిల్లలకు తెలుగు నేర్పాలి. ప్రతి ఇంట్లో చక్కటి తెలుగు మాట్లాడాలి. మన చిన్నతనంలో వేమన శతకం, సుమతీ శతకం నేర్చుకున్నాం. ఇప్పటి పిల్లలకు వేమన ఎవరో కూడా తెలీదు. అది మన దౌర్భాగ్యం.

అమ్మ చేతి గోరుముద్ద తెలుగు. రుచి రాగాల పాల ముద్ద తెలుగు.

## పాఠశాలల నిర్వహణ కమిటీ కమిటీ(ఎస్ఎంసి) ఎన్నికల షెడ్యూల్ విడుదల

### ఈ నెల 8 న ఎన్నికల నిర్వహణ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ పాఠశాల ల్లో (స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ- ఎస్ ఎం సి) కమిటీ ఎన్నికలకు రాష్ట్ర విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గల నోటీసు బోర్డులో ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా ప్రదర్శించాలని సూచించింది.

ఈనెల 5న (సోమవారం) ఉదయం ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ తో పాటు మరియు ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించడం,సాయంత్రం ఓటరు జాబితాను ఖరారు చేసి మరియు దానిని నోటీసు బోర్డులో పొందపరచడం, ఈ నెల 8 న (గురువారం) ఉదయం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల నిర్వహణ అనంతరం పాఠశాలల నిర్వహణ కమిటీ ప్రమాణ స్వీకారం, మధ్యాహ్నం 3 గంటలకు పాఠశాలల్లో నిర్వహణ కమిటీ తొలి సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులో పేర్కొంది.

భీమిలి మండలం లో 98, భీమిలి జోన్( జీవీఎంసీ) లో 24 పాఠశాలలకు ఎన్నికల నిర్వహణ : జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ సూచనల మేరకు భీమిలి మండలం, భీమిలి జోన్ (అర్బన్) లో పాఠశాలల నిర్వహణ కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నామని మండల విద్యాశాఖాధికారిణులు శివరాణి, జయప్రదలు తెలిపారు. వారు మాట్లాడుతూ భీమిలి మండలం లో పాఠశాలలకు గాను ప్రాథమిక పాఠశాలలు 66,ప్రాథమికోన్నత పాఠశాలలు 18,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 21 మొత్తం 98 పాఠశాలలకు, జీవీఎంసీ భీమిలి జోన్(అర్బన్) లో ప్రాథమిక పాఠశాలలు 18,ప్రాథమికోన్నత పాఠశాలలు 2,ఉన్నత పాఠశాలలు 4 మొత్తం 24 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి పాఠశాలలో గల నోటీసు బోర్డు లో ఓటర్ల జాబితా( విద్యార్థుల తల్లితండ్రులు) ను ప్రదర్శించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించినట్లు ఎంఈఓ లు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** తాడేపల్లి క్యాంప్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు ఉమ్మడి విశాఖ జిల్లా వైయస్ఆర్‌సీపీ నాయకులతో క్యాంప్ ఆఫీస్‌లో సమావేశం లో ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత బొత్స సత్యనారాయణ ని ఎంపిక చేశారు.,రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై గౌరవ వైయస్ జగన్ పలు సూచనలు చేశారు., పెందుర్తి నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లవేళలా పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు ప్రజలకు అందుబాటులో ఉంటూ 2029 సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కు మాట ఇచ్చారు.

## గౌ॥ లక్ష్మీపార్వతికి ఆచార్య హోదా రద్దు

## హర్షించిన ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు ఆచార్య లక్ష్మీపార్వతి ఆంధ్ర యూనివర్సిటీలో తెలుగు విభాగంలో టిడిఆర్ హబ్ ద్వారా గౌరవ ఆచార్యులుగా నియమించడం జరిగింది అలాగే కొంతమంది ని గైడ్ షిప్ గా ఇవ్వటం జరిగింది సంగతి తెలిసిన విషయమే పై రెండింటిని ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ ఆచార్యుని హోదా మరియు గైడ్ షిప్ ని రద్దు చేయటాన్ని ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి సభ్యులు వర్షం వ్యక్తం చేశారు అదే రకంగా తక్షణమే టిడిఆర్ హబ్ ద్వారా జరిగిన ఇతర పీహెచ్డీలను 1400 కూడా రద్దు చేయాలని ఎగ్జిక్యూటివ్ కోటాలోని అనేకమైనటువంటి అవకతవకలు ఉన్నాయని ఎయిడెడ్ ఫ్యాకల్టీకి గైడ్ షిప్ ను కూడా రద్దు చేయాలని ఇంకా ఎకనామిక్స్ హెడ్ గా కొనసాగుతున్న ఏ డేట్ ఫ్యాకల్టీని పదవి నుంచి తప్పించాలని ఆంధ్ర యూనివర్సిటీ అధికారుల్ని కోరటం జరుగుతుంది. అదే రకంగా మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ PhD అడ్మిషన్ కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాం.ఈ ప్రకటన ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ ఎం సురేష్ మీనన్ సెక్రెటరీ డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ దాస్ భాను సూరి తదితరులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విద్యుత్ శాఖ ఉమ్మడి జిల్లాల ఎస్ ఈ గా శ్యాంబాబు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ శాఖ ఉమ్మడి విశాఖ జిల్లా పర్యవేక్షక(సూపరెండెంట్) ఇంజనీర్(ఆపరేషన్ జోన్)గా జి శ్యాంబాబు బుధవారం బాధ్యత లను స్వీకరించినట్లు ఆ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్( ఆపరేషన్ జోన్ విశాఖ) పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. స్థానికం గా గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ ఇంతవరకు ఎస్ఈ గా విధులు నిర్వర్తించిన ఎల్ మహేంద్రనాధ్ కార్పోరేట్ కార్యాలయం క్వాలిటీ కంట్రోల్ జీఎం గా బదలీ పై వెళ్లారు. కాగా విశాఖ విద్యుత్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో విద్యుత్ శాఖ ఈఈ పోలాకి శ్రీనివాసరావు తో పాటు పలువురు విద్యుత్ అధికారులు ఎస్ఈ శ్యాంబాబు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన న్యాయ అవగాహనా సదస్సు



విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళ పాలెం గ్రామంలో గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వీరికో సంస్థ వారి సహకారంతో దివ్యాంగ బాలబాలికల కోసం ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గారు అయినటువంటి శ్రీమతి కె విజయ కళ్యాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల అనాథల పట్ల వివక్ష చూపరాదని అలా చేసినట్లయితే చట్టరీత్యా వారు శిక్షార్హులని అందరితోపాటు వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని తెలియజేశారు. ఎవరైనా వారి పట్ల అనుచితంగా అనైతికంగా ప్రవర్తించిన ఎడల వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు ఫిర్యాదు చేయవచ్చునని న్యాయ సేవా అధికార సంస్థ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.సదరం సర్టిఫికెట్లు గానీ,ఆధార్ కార్డు జారీలో లోపాలు గాని ఇతర ఏ సమస్యలు ఉన్నా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ విజయనగరం వారిని సంప్రదించవచ్చునని తెలియజేశారు. అనంతరం వీర్కో సంస్థ జనరల్ మేనేజర్ టీ ప్రవీణమరియు గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అయినటువంటి ఆర్ జగదీశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేసినారు.

## లో వోల్టేజి సమస్యపై కొణతాలకు ఫిర్యాదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం దుర్గ నాయుడు వీధి పరిసర ప్రాంతాలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నయని మాజీ మంత్రి శాసనసభ్యుడు కొణతాల రామకృష్ణకు స్థానికులు చేశారు .ఈ మేరకు ఆయనకు వినతి పత్రం అందజేశారు చాలా రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఫిర్యాదులు చేస్తున్న అధికారులు పట్టించుకోలేదన్నారు విద్యుత్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు పిల్లలు వృద్ధులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్థానిక అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ద శ్రీనివాసరావు బీశెట్టి సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కిరణ్ హోమ్‌లో 20 రోజుల్లో 14మంది చిన్నారుల మృతి

**ఢిల్లీ:** దేశ రాజధానిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఓ ఆశ్రమంలో చిన్నారుల అనుమానాస్పద మరణాలు చర్చనీయాంశమయ్యాయి. గడిచిన 20 రోజుల్లోనే 14 మంది ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోంది. అందులో ఎక్కువ మంది మానసిక వికలాంగులే కావడం కలచివేస్తోంది. మొత్తంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 27 మంది చనిపోగా, మరణాలకు గల కారణాలు తెలియకపోవడం సంచలనంగా మారింది. దీనిపై వార్తలు రావడం, విపక్షాలు ఆందోళనలతో స్పందించిన 'ఆప్' ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది.

దేశ రాజధానిలో ఇటువంటి పరిణామం చోటుచేసుకోవడం షాక్‌కు గురిచేసిందని మంత్రి ఆతిశీ పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్యాలను సహించేదిలేదని, పూర్తి స్థాయిలో దర్యాప్తు తర్వాత బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. 48గంటల్లోగా దీనిపై దర్యాప్తు జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖా శర్మ.. నిజనిర్ధారణ బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై ఆందోళనకు దిగిన భాజపా.. ఆశ్రమం ముందు ధర్నా చేపట్టింది. ప్రాంగణంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించింది. తమకు ఉన్న సమాచారం ప్రకారం, పిల్లలకు మురికి నీరు అందుతోందని, ఆహారం, చికిత్స కూడా సరిగా ఇవ్వడం లేదని భాజపా నేతలు ఆరోపించారు. దీనికి బాధ్యులైన అధికారులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.


దిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఆశా కిరణ్ పేరుతో మానసిక వికలాంగుల ఆశ్రమం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ హోం సాంఘిక సంక్షేమ శాఖ కిందకు వస్తుంది. ఇటీవల ఆ విభాగాధిపతి రాజీనామా చేయడంతో అది ఖాళీగా మారింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాడ్ జైల్లో ఉండటంతో ఆ శాఖ బాధ్యతలను వేరే మంత్రికి అప్పగించలేకపోయారు.

## కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కేరళ వరద బాధితులకు సహాయం చేసేందుకు సిపిఎం పార్టీ శుక్రవారం విరాళాలు సేకరించింది. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆ పార్టీ భీమిలి జోన్ కమిటీఆధ్వర్యంలో స్థానిక చిన్న బజారు లోవిరాళాలు ను సేకరించారు. దీన్ని వర్తక సంఘము అధ్యక్షులు వెంకటరమణ ప్రారంభించారు.ఈ సందర్భం గా పార్టీ జిల్లా నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కేరళ వరద బాధితుల కోసం చేపట్టిన కార్యక్రమం లో తొలి రాజు 5వేల 517 రూపాయిలను విరాళాలు గా సేకరించామన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోనల్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు, నాగరాజు, భీమిలి ముఠామేస్త్రి గురప్ప తదితరులు పాల్గొన్నారు.

# కళ్లు నక్షత్రాల్లా మెరిసిపోవాలన్నా ఆరోగ్యంగా ఉండాలన్నా, తీసుకోవాల్సిన ఆహారాలు



మనిషి శరీరంలో ఉన్న జ్ఞానేంద్రియాల్లో కళ్లు చాలా ముఖ్యమైనవి. అవి లేకపోతే మనం ఏవీ చూడలేము. ప్రపంచం అంతా నల్లగానే కనిపిస్తుంది. ఆ అద్భుతమైన రంగుల లోకాన్ని చూడాలంటే కచ్చితంగా నేత్రాలు కావాల్సిందే. కళ్లు లేని వాళ్లు పడే బాధ చూస్తుంటేనే అది అర్థం అవుతుంది.

ఏ పనీ చేసుకోలేక వారు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. మరొకరి సాయం లేకుండా వారి పనులు కూడా వారు చేసుకోలేరు. అలాంటి సమస్యలు మీరు కూడా పడొద్దు అనుకుంటే కళ్లను కాపాడుకోవాల్సిందే. కళ్ల ఆరోగ్యం ఎంత బాగుంటే మీ జీవితం అంత బాగుంటుంది.

అయితే అవి కళ్లు ఆరోగ్యంగా ఉండాలన్నా, నక్షత్రాల్లా మెరిసపోవాలన్నా కొన్ని ఆహారాలు తప్పనిసరి. కళ్ల ఆరోగ్యం బాగుంటనే మనిషి కూడా చాలా అందంగా కనిపిస్తాడు. కళ్లపైనే చాలా మంది అందం కూడా ఆధారపడి ఉంటుంది. మరి చేప కళ్ల లాంటి అందమైన కళ్లు కావాలన్నా, అవి బాగా కనిపించాలన్నా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

**1. ఆకుకూరలు:** ఆకుకూరలు దృష్టిని మెరుగు పరచడానికి చాలా బాగు ఉపయోగపడతాయి. అందులో ఉండే విటామిన్లు, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల కళ్లు చక్కగా కనిపిస్తాయి. ముఖ్యంగా వీటిలో ఉండే లుటిన్ కూడా నేత్రాల ఆరోగ్యానికి మంచిది.

**2. క్యారెట్:** క్యారెట్ లో విటమిన్ ఏ, బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. విటామిన్ ఏ కంటి చూపునకు తోడ్పడుతుంది. దీని వల్ల రెటీనాలో ఉండే వర్ణ ద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయ పడుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి ఇన్ఫెక్షన్లు కూడా రాకుండా రక్షిస్తుంది.

**3. చిలకడదుంప:** చిలకడదుంపలో ఉండే విటమిన్ ఏ, విటమిన్ సీ, లుటిన్ లు అధికంగా ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది.

**4. బాదాం:** బాదాం పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. బాదాం తరచుగా తీసుకుంటే వయసు మీద పడడం వల్ల వచ్చే మచ్చల క్షీణత, కంటి శుక్లం సమస్యను నివారిస్తుంది.

**5. గుడ్లు:** గుడ్లలో లుటిన్, జియాక్సంతిన్ సమృద్ధిగా ఉంటాయి. ఇది వయసు సంబంధిత దృష్టి లోపం ప్రభావాన్ని తగ్గిస్తుంది. వీటిలో విటమిన్ సి, ఇ, జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి.

**6. సిట్రస్ పండ్లు:** సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ ఇ లాగా విటమిన్ సి అనేది యాంటీ ఆక్సిడెంట్. ఇధి వయసు సంబంధిత దృష్టి సమస్యలతో పోరాడుతుంది.

**7. చేపలు:** చేపల వల్ల కూడా కంటి ఆరోగ్యం చాలా బాగుంటుంది. వీటిలో ఉంటే ఒమేగా-3 కోవ్వు ఫ్యాటీ ఆమ్లాలు, యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కళ్లు మసకగా కనిపించే సమస్య ఉన్న వారికి అ సమస్యను దూరం చేస్తుంది.

సో ఇంకెందుకు ఆలస్యం... పైన చెప్పిన ఆహార పదార్థాలన్నింటినీ వారంలో ఒక్కసారైనా తినండి. అంటే ఒక్కో రోజు ఒక్కో రకమైన ఆహారం తీసుకుంటే కేవలం కళ్ల ఆరోగ్యమే కాదండోయ్.. మీ శరీర ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.

# హిమోగ్లోబిన్ లేకపోతే ఎన్ని రకాల సమస్యలో ?



మీరు ఎప్పుడైనా ఏదైనా అనారోగ్య సమస్య వచ్చినప్పుడు డాక్టర్ వద్దకు వెళ్తే.. డాక్టర్ పలు వైద్య పరీక్షలు నిర్వహించడం, అందులో ఎక్కువ ఛాన్సెస్ మీకు హిమోగ్లోబిన్ లోపం ఉందని చెప్పడం చూసే ఉంటారు. దానికి కారణం హిమోగ్లోబిన్ లేకపోవడం వల్ల శరీరంలో చోటుచేసుకునే మార్పులే ఆరోగ్య సమస్యల రూపంలో బయటపడుతుంటాయి.

ఇంతకీ హిమోగ్లోబిన్ లోపం ఎందువల్ల ఏర్పడుతుంది అంటే.. ఐరన్ లోపం వల్ల హిమోగ్లోబిన్ లోపిస్తుంది. ఐరన్ ఉన్న ఫుడ్స్ తినకపోతే ముందుగా శరీరంలో ఐరన్ లోపిస్తుంది. ఆ తరువాత అది కాస్తా హిమోగ్లోబిన్ లోపానికి దారితీస్తుంది. అందుకే ఐరన్ ఫుడ్స్ ఎక్కువగా తినాలి. అలాగే విటమిన్ B12, ప్రొటీన్స్ వంటి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

**త్వరగా అలిసిపోతుంటారు**

శరీరంలో ఎర్ర రక్త కణాలు కానీ లేదా హిమోగ్లోబిన్ కానీ తక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సీజన్ అందడం ఇబ్బందిగా మారుతుంది. ఈ కారణంగానే హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారు త్వరగా అలిసిపోతుంటారు. అంతేకాకుండా హిమోగ్లోబిన్ లోపంతో బాధపడే వారిలో తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు తిరగడం, చర్మం పేలిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.

**స్త్రీ, పురుషుల్లో హిమోగ్లోబిన్ నార్మల్ లెవెల్స్ ఎంత ఉంటాయి ?**

పురుషుల్లో నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 14.0 గ్రామ్స్ పర్ డెసిలిటర్ నుండి 17.5 gm/dl ఉంటాయి. స్త్రీల విషయానికొస్తే.. నార్మల్ హిమోగ్లోబిన్ లెవెల్స్ 12.3 gm/dl నుండి 15.3 gm/dl ఉంటాయి.

మెడిసిన్స్‌పై ఆధారపడకుండా హిమోగ్లోబిన్‌ని సహజంగా పెంచుకోవాలంటే.. పాలకూర లాంటి ఆకు కూరలు బాగా తినాలి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

పచ్చి బఠానీలు, పప్పు ధాన్యాలు, బీన్స్ వంటి గింజల్లోనూ ఐరన్ అధికంగా ఉంటుంది. మీ ఆహారంలో వీటిని ఒక భాగంగా చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. డ్రై ఫ్రూట్స్‌తో పాటు ఎండు ద్రాక్షల్లోనూ ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఎలాంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరుగుతాయంటే ..**

యాపిల్స్, ద్రాక్ష పండ్లు, అరటి పండ్లు, దానిమ్మ పండ్లు, పుచ్చకాయలు వంటి పండ్లు తింటే హిమోగ్లోబిన్ లెవెల్స్ సహజంగా పెరుగుతాయి.

ఐరన్‌కి, హిమోగ్లోబిన్‌కి ఎలాగైతే లింక్ ఉందో.. అలాగే ఐరన్‌కి, విటమిన్ సి కూడా అంతే లింక్ ఉంది. ఐరన్ లోపంతో హిమోగ్లోబిన్ లోపం ఏర్పడినట్టుగానే.. ఒంట్లో విటమిన్ సి తగినంత మోతాదులో లేకపోతే.. మీరు తినే ఆహారంలో ఉన్న ఐరన్‌ని మీ శరీరం స్వీకరించలేదు. అందుకే ఐరన్ ఫుడ్స్ తీసుకునే క్రమంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజెస్, నిమ్మరసం, స్ట్రాబెర్రీ పండ్లు, టమాటాలు వంటివి ఆహారంలో ఒక భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# సీతాఫలంతో క్యాన్సర్ కణాలకి చెక్



ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వాటితో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందడంతో పాటు సమస్యలను నివారించవచ్చు. ఎందుకంటే పండ్లలో మానవ శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. సీతాఫలం తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి

సీతాఫలంలో మానవ శరీరానికి అవసరమైన విటమిన్స్, మినరల్స్, ఇతర ప్రయోజనకర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ కారణంగా సీతాఫలం మన ఆరోగ్యాన్ని రక్షించగల శక్తిని కలిగి ఉంటుంది.

సీతాఫలంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

అలాగే ఫైబర్‌ని ఎక్కువగా కలిగిన ఈ ఫలాలు శరీర జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి.. మలబద్ధకం, అజీర్తి, కడుపు మంట వంటి జీర్ణ సంబంధ వ్యాధులను నివారిస్తాయి.

ఇంకా సీతాఫల్‌లోని అసిమైసిన్, బులాటాజిమ్ అనే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ నిరోధకాలుగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలో ఏవైనా క్యాన్సర్ కణాలు ఏర్పడినా వాటిని నివారిస్తాయి.

ఇవే కాక ఈ పండ్లలో మెగ్నిషియం, పొటాషియం వంటి మినరల్స్ కూడా ఉన్నందున ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. అదనంగా గుండె సంబంధింత సమస్యలను నిరోధిస్తాయి.

# బంగాళ దుంపలతో అప్పడాలు..



బంగాళాదుంపలతో తినే కూరలే కాదు.. చిరుతిళ్లు కూడా చాలా ఉన్నాయి. మార్కెట్లలో లభించే లేస్ వంటి చిప్స్ లలోనే కాదు.. బిస్కెట్ల తయారీలోనూ బంగాళాదుంపలను వాడుతున్నారు. అలుగడ్డలతో తయారు చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ టేస్ట్ గురించైతే ఇక ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పేరు వింటేనే నోట్లో నీళ్లూరిపోతాయి. ఇవన్నీ కాదు గానీ.. ఇంట్లోనే బంగాళాదుంపలతో అప్పడాలు తయారు చేసుకుని.. వాటిని వేడివేడి నూనెలో వేయించి.. పప్పు, సాంబార్ రైస్ లో నంచుకుని తింటే ఎలా ఉంటుంది ఒక్కసారి ఊహించుకోండి. ఇంకెందుకు లేటు.. ఇలా తయారు చేసేసుకోండి మరి.

బంగాళదుంపల అప్పడాల తయారీకి కావలసిన పదార్థాలు:

పెద్ద బంగాళాదుంపలు-1కిలో, ఉప్పు-3 టీ స్పూన్లు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత

**తయారీ విధానం:** బంగాళదుంపలపై పొట్టును శుభ్రంగా చెక్కు తీసేసి నీటిలో వేసుకోవాలి. ఒక్కొక్క దుంపను తీసుకుని స్లైసర్ తో చిన్న చిన్న స్లైస్ లుగా కట్ చేసుకుని.. వాటిని నీటిలో వేసి కడగాలి.

మరో గిన్నెలో నీరు పోసి.. అందులో కొద్దిగా ఉప్పువేసి వేడి చేయాలి. అవి వేడయ్యాక స్లైస్ గా చేసిన బంగాళదుంప ముక్కలను వేసి రెండు నిమిషాలు ఉడకించాలి.

ఆ నీటిని వడగట్టి.. శుభ్రంగా ఉన్న కాటన్ వస్త్రాన్ని తీసుకుని.. బంగాళదుంప స్లైస్ లను ఒక్కొక్కటిగా దానిపై వడియాల మాదిరిగా ఉంచి ఎండలో పెట్టాలి. లేదా ఫ్యాన్ కిందైనా పూర్తిగా ఎండేంతవరకూ ఆరనివ్వాలి. కానీ ఎండలో పెడితే అవి పూర్తిగా ఆరతాయి.

ఇలా తడి లేకుండా ఆరబెట్టిన లేదా ఎండబెట్టిన బంగాళాదుంప స్లైస్ లను డబ్బాలో గాలి తగలకుండా వేసి నిల్వ ఉంచుకోవాలి. ఇవి 6 నెలల వరకూ తాజాగా ఉంటాయి. ఎంతో సింపుల్ గా ఇలా ఆలూ అప్పడాలను తయారు చేసుకుని అన్నం తినేటపుడు నూనెలో వేయించుకుని తింటే .. ఆ రుచే వేరు.

## కొబ్బరినూనెతో వంట చేస్తే సూపర్ బెనిఫిట్స్.. !



కొబ్బరినూనెతో వంట అనగానే ఛీ అలా ఎవరు తింటారు అనుకున్నారు కదూ. కానీ.. మనం రోజూ వంటల్లో వాడే సన్ ఫ్లవర్, పామాయిల్, వేరుశెనగ నూనెల కంటే.. కొబ్బరినూనెతో తయారు చేసే వంటతినడం ఆరోగ్యానికి చాలా మంచిది. కేరళ రాష్ట్రం వైపు ఎక్కువగా కొబ్బరినూనెనే వంటలో వాడుతారు. ఇందులో 90 శాతం సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇతర వంట నూనెలల్లో ఇవి నామమాత్రంగానే ఉంటాయి. కొబ్బరి నూనెలో ఉండే లారిక్ ఆమ్లం శరీరంలో పేరుకుపోయిన కొవ్వుని కరిగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.


ఊబకాయాన్ని తగ్గించడంలో కొబ్బరినూనెకు సాటి మరొకటి లేదు. సోయాబీన్ నూనెతో పోల్చితే.. కొబ్బరినూనెకే కొవ్వును కరిగించే శక్తి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పొట్టను తగ్గించడంలో కొబ్బరినూనె సహాయపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కరిగించి.. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది.

కొబ్బరి నూనె వంటలో ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. కొబ్బరినూనెలో లభించే ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణ వ్యవస్థలోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. అలాగే కడుపులో మంటను కూడా తగ్గిస్తాయి.

మూర్ఛ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించాలంటే.. కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినడం మంచిది. అలాగని రెండు, మూడు గరిటల నూనెను ఒకేసారి వాడకూడదు. ఒకటిరెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వినియోగించి ఆహారాన్ని తయారు చేసుకోవాలి.

కొబ్బరి నూనెలో ఉండే లారిక్ యాసిడ్ దంతాల పటుత్వాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మెదడు పనితీరును కొబ్బరి నూనె మెరుగుపరుస్తుంది. అందుకే కొబ్బరినూనెతో చేసిన వంటకాలు తినేవారిలో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.

# మీరు తరచుగా తలనొప్పితో బాధపడుతున్నారా?



మనిషి పుట్టిన తర్వాత అనారోగ్యానికి గురికావడం సర్వసాధారణం. అదేవిధంగా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి ఏ పనిపైనా స్పష్టంగా ఆలోచించడానికి అనుమతించదు. అందుకే తలనొప్పి వచ్చిన వెంటనే తగిన మాత్ర కోసం వెతకడం ప్రారంభిస్తాం. కానీ అది తప్పు. తలనొప్పులు జీవితంలో ఒక్కసారైనా రావనేది ఉండదు. ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం శరీరానికి మంచిది కాదని వైద్యులు సూచిస్తున్నారు. బదులుగా తలనొప్పి, దాని దుష్ప్రభావాల నుండి బయటపడటానికి మరింత శక్తివంతమైన హోం రెమెడీస్ కోసం వెళ్లడం మంచిది.

తలనొప్పి అనేక కారణాల వల్ల రావచ్చు. అయితే మీరు దానిని గుర్తించి దానికి తగిన పరిష్కారాన్ని కనుగొనాలి. చాలా సార్లు మనం ఎండ, వేడి, శబ్దం మొదలైన వాటి వల్ల తీవ్రమైన తలనొప్పి సమస్యను ఎదుర్కొంటాము. కొన్నిసార్లు తలనొప్పి అధిక శరీర ఉష్ణోగ్రత లేదా పిత్త ప్రభావం కారణంగా కూడా కనిపిస్తుంది. కొంతమందికి చల్లని వాతావరణం అంటే వర్షాకాలం, చలికాలం లేదా ఏసీ నుంచి సైనస్ తలనొప్పి వస్తుంది. ఇలాంటి అనేక సమస్యలకు హోం రెమెడీస్‌తో పరిష్కారం లభిస్తుంది. ఇవి ఆరోగ్యానికి హాని కలిగించకుండా తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

తరచూ తలనొప్పి వచ్చిన ప్రతిసారీ తులసి ఆకులను ఒక కప్పు నీటిలో వేసి మరిగించాలి. అందులో తేనె కలుపుకుని తాగితే తలనొప్పి తగ్గుతుంది.

శరీర ఉష్ణోగ్రత వల్ల తలనొప్పి వస్తుంటే, మజ్జిగ లేదా మంచినీళ్లు తాగడం లేదా మీ ఇంట్లో పటిక నూనె ఉన్నట్లయితే దానిని తలకు, పాదాలకు రాసుకుంటే తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు.

దీనికి మరో అద్భుతమైన రెమెడీ లవంగాలు. మీరు దానిని పాన్‌లో కొద్దిగా వేడి చేసి, ఆపై ఈ వేడి లవంగ మొగ్గలను శుభ్రమైన రుమాలులో చుట్టండి. కొంత సమయం పాటు దాని వాసనను ఆస్వాదించండి. ఇలా చేయడం వల్ల తలనొప్పి చాలా త్వరగా తగ్గిపోతుంది. ఇది చిన్న పిల్లలకు కూడా చేయవచ్చు. అంతే కాకుండా లవంగం, కొబ్బరినూనె కలిపి ఆ మిశ్రమాన్ని నుదుటిపై రాసుకుని జజ్జి పాలలో లవంగం ఉప్పు కలిపి తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఎండుమిర్చి, పుదీనాతో టీ తయారు చేసి తాగడం వల్ల కూడా తలనొప్పి నుంచి బయటపడవచ్చు. లేదా రోజూ తీసుకునే టీలో కొన్ని పుదీనా ఆకులు, మిరియాల పొడి వేసి బాగా మరిగించి తాగవచ్చు.

తమలపాకులను మిశ్రమం లేకుండా తీసుకుంటే తలనొప్పి కూడా తగ్గుతుంది.

6-7 ఎండుద్రాక్షలను ఉదయం లేదా రాత్రి లేదా రెండుసార్లు తీసుకుంటే తరచుగా వచ్చే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఒక నెల రోజులు ఆగకుండా రోజూ చేయాలి. ఇది జీర్ణక్రియను కూడా సులభతరం చేస్తుంది. కొన్నిసార్లు జీర్ణక్రియ బలంగా లేనప్పుడు కూడా తలనొప్పి కనిపిస్తుంది.

మరో సింపుల్ హోం రెమెడీ ఏంటంటే.. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఇది తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొన్నిసార్లు కడుపులో గ్యాస్‌తో తలనొప్పి వస్తుంది. అందుకే దీనిని తగ్గించుకోవడానికి నిమ్మరసం, గోరువెచ్చని నీరు చాలా ఉపయోగపడతాయి.

తలనొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు తులసి, అల్లం మంచి పదార్థాలు. ఈ రెండూ తలనొప్పిని తగ్గిస్తాయి. తులసి ఆకు, అల్లం రసం కలపండి. తర్వాత దీన్ని నుదుటిపై రాసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. దీనిని తినవచ్చు. కానీ తలకు అప్లై చేయడం వల్ల ఎక్కువ ఫలితాలు వస్తాయి.

ఇవన్నీ కాకుండా మరో ఎఫెక్టివ్ హోం రెమెడీ చింతపండును నుదుటిపై రుద్దడం. ఇలా చేయడం వల్ల తలనొప్పి త్వరగా తగ్గిపోతుంది.

జాజికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మీకు తెలిసి ఉండవచ్చు. అంతే కాకుండా మీకు తలనొప్పి వచ్చినా, జాజికాయ పొడిని వేడి నీటిలో కలిపి తీసుకుంటే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

## కూరల్లో సాధారణ ఉప్పుకి బదులు దీనిని వాడండి



ఇప్పుడు ఏ వయసువారిని కదిలించినా ఒళ్లు నొప్పులు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు అంటుంటారు. ఒకప్పుడు వయసు పైబడిన వారిలో కనిపించే అనారోగ్య సమస్యలు.. ఇప్పుడు యుక్తవయసైనా రాకుండానే వచ్చేస్తున్నాయి. అందుకు కారణాలు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మన తినే ఆహారం, జీవనశైలే కారణం. ఉప్పు లేకపోతే ఏ వంటకూ రుచి ఉండదు. అలాంటి ఉప్పు కూడా ఇప్పుడు కల్తీ అయిపోతుంది. అయోడిన్ ఉన్నది వాడాలో లేనిది వాడాలో కూడా కన్ఫ్యూజనే. మన పెద్దలు కల్లుప్పు (గళ్ల ఉప్పు) వాడేవారు కాబట్టి.. వాళ్లకు నొప్పుల పరంగా ఇబ్బందులు వచ్చేవి కాదు.

ఇప్పుడు ఒళ్లు నొప్పులు వస్తున్నాయంటే వైద్యులు కూడా.. కొన్నిరకాల ఆయుర్వేద ఉప్పులను వాడాలని సూచిస్తున్నారు. పింక్ సాల్ట్, బ్లాక్ సాల్ట్ ఇలా రకరకాల ఉప్పులను తయారు చేస్తున్నారు. సాధారణ ఉప్పు కంటే.. నల్ల ఉప్పును ఆహారంలో తీసుకుంటే మంచిదని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

ఇది ప్రత్యేకంగా విడిగా తీసుకోవాల్సిన పనిలేదు. సాధారణంగా కూరల్లో ఉప్పును ఎలా వేస్తామో.. దానికి బదులు నల్ల ఉప్పును వేస్తే చాలు. ఈ ఉప్పును వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపుబ్బరం, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలకు బాగా పనిచేస్తుంది.

కండరాల నొప్పులు, గుండెల్లో మంట, కాలి పిక్కలు పట్టేయడం వంటి సమస్యలను కూడా నల్ల ఉప్పు తగ్గిస్తుంది.

అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారికి నల్ల ఉప్పు మంచి ఔషధంలా పనిచేస్తుంది. దీనివల్ల రక్తం పలుచబడటంతో పాటు.. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా కూడా ఉంటుంది. గుండెజబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది.

నల్ల ఉప్పును రోజూ తీసుకుని ఆహారంలో కలిపి తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గడంతో పాటుగా.. సైనస్, దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి కూడా విముక్తి లభిస్తుంది. అంతేకాదు షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

# పంట వేసిన ప్రతి కౌలు రైతుకు రుణం అందాలి

విజయనగరం: పొలంలో పంట వేసిన ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ నుండి పంట రుణం అందాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. 70 కోట్ల రుణాలను కౌలు రైతులకు ఈ ఏడాది అందించాలని తెలియారు.

సీసీ ఆర్ సి కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ఏడాది రుణం అందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో జె.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13 వేల సీసీ ఆర్ సి కార్డులను కౌలు రైతులకు ఇవ్వడం జరిగిందని, మండల వారీగా ఆ జాబితాలను బ్యాంక్ అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. ఓనర్స్ తీసుకుంటున్నారు కనుక కౌలు దారులకు రుణాలు ఇవ్వలేకపోతున్నామని కొంతమంది బ్యాంకర్లు జేసీ దృష్టికి తెచ్చారు. పంట వేసిన వారికే పంట రుణం పొందే అర్హత ఉంటుందని, కౌలు రైతులందరికీ రుణం వచ్చేలా చూడాలన్నారు. బాంక్ నుండి రుణం పొందిన వారు రుణం చెల్లించకుండానే అదే సర్వే నెంబర్ పై కొత్త రైతు రుణ కోసం



వస్తున్నారని, రికవరీ కావడం లేదని బ్యాంకర్లు చెప్పారు . ఇటువంటి సమస్య పరిష్కారం కోసం కొత్త విధానం త్వరలో రాబోతోందని, ధాన్యం కొనుగోళ్ల సమయంలో వారు రుణం పొందిన ఖాతా కే డబ్బులు జమ అయ్యేలా చూస్తామని తెలిపారు. బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు కలిసి గ్రామాల్లో రైతుల వద్దకే వెళ్లి. రుణ దరఖాస్తులను తీసుకోవాలని సూచించారు. ఎల్.డి.ఎం అన్ని బ్యాంక్ ల అధికారులకు సర్కులర్ పంపాలని తెలిపారు. సీసీఆర్సి కార్డులు ఉన్న రైతులంతా అర్హులేనని, వారి పై ఎలాంటి అనుమానాలకు తావు లేదని వారికి పంట రుణాలు, పశు రుణాలను అందజేసి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు.

**పొలంబడి ఫలితాలు క్షేత్ర స్థాయికి చేరాలి**

పొలంబడి లో నేర్పుతున్న ఉత్తమ అభ్యాసాలు, సాంకేతిక అంశాలు, వాటి ఫలితాలు క్షేత్ర స్థాయి రైతు వరకు చేరాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల సమావేశం అనంతరం పొలంబడి పై సమీక్షించారు. ప్రతి మండలం లో పంట వారీగా, ఎంత మంది రైతులు ఉన్నారు, వారిలో కౌలు రైతులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సమర్పించాలని తెలిపారు.

ప్రతి పొలంబడి కార్యక్రమంలో ఎంత మంది రైతులు హాజరవుతున్నారు, అటెండన్స్ , ఫోటోలతో సహా పంపించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు, ఎల్.డి.ఎం వివిఆర్ మూర్తి, పలు బ్యాంకుల ప్రతినిధులు, ఏ.డి.ఏ లు, ఏ.ఓ లు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పోస్టర్ రిలీజ్ డా. కె.సుమన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాల్తేర్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆగస్టు 19వ తేది ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 18,19,తేదీలలో మెగా ఫోటో ప్రదర్శన సంబందించిన పోస్టర్ ను విజయమెడికల్ సెంటర్ ఎం. డి., కె. డా.సుమన్, డైరెక్టర్ డా.సూర్యనారాయణ సమావేశ మందిరం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి, సీనియర్ ఫోటోజర్నలిస్ట్ ఎం. వి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ ఫోటో ప్రదర్శన ఆంధ్ర విశ్వకళపరిషత్ హిందీ విభాగం సెమినార్ హాల్లో జరుగుతుంది అని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సుమారు 30మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొంటున్నారు అని సొసైటీ నిర్వహించే ఫోటోగ్రఫీ పై అవగాహనా సదస్సులు, ఫోటో షూట్స్ లో పాల్గొనాలన్న ఉత్సాహం ఉన్నాఫోటోగ్రాఫర్స్ కార్యదర్శి ఎం.వి. శ్రీనివాస రెడ్డి 9393909053 ని సంప్రదించి ఈ ఫోటో ప్రదర్శన లో పాల్గొనవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పి. ఎన్. షేత్, ఉపాధ్యక్షులు జగపతి రాజు, సభ్యులు కె ఎం కె రమేష్, బి.ఎన్ ప్రసాద్, వేణుగోపాల్ రావు, సన్నీ, పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే సమాజ సేవ అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిన్నతనం నుండే సమాజ సేవ అలవర్చుకునేలా ఓల్డ్ ఏజ్ హోమ్ లో కుమారుడి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కొనియాడారు. జిల్లా పరిషత్ అమెరికన్ హాస్పిటల్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో సారిపల్లి సంతోష్, లక్ష్మి మంజుల దంపతుల కుమారుడు షణ్ముఖ వేదాన్ష్ పుట్టినరోజు వేడుకలకు వాసుపల్లి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు వాసుపల్లి చేతుల మీదగా వృద్ధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలో సృజనాత్మక, మంచి నడవడిక వంటి వాటినీ ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో భావితరాలకు మంచి భవిష్యత్తు అందించాలంటే వారిలో సమాజ సేవ, పెద్దల పట్ల గౌరవం పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో నానమ్మ తాత్తయ్య అప్పలకొండ, దుర్గారావు, అమ్మమ్మ వెంకటలక్ష్మి, అత్తయ్య గౌరీ, శ్యామల మరియు మావయ్య సునీల్ కుమార్, కార్పొరేటర్లు చెన్నా జానకిరామ్, పల్లా దుర్గారావు వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, సరవెశ్వరరెడ్డి, దస్మాంతుల మాణిక్యాలరావు,కనకరెడ్డి, మాదాబత్తుల రమేష్, ముజుబ్ ఖాన్,సుగుణకుమార్ సాగర్, అజయ, కుండేటి సుధాకర్, ఆకుల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రంగసాయి థియేటర్ అవార్డ్స్-2024 బహూకరణోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ "రంగసాయి నాటక సంఘం"14వ వార్షికోత్సవ వేడుకలు...రంగసాయి థియేటర్ అవార్డ్స్-2024, జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం కళాభారతిలో అంగరంగ వైభవంగా, విజయోత్సవంగా జరిగింది. విశాఖ నాటకరంగ పల్లకీకి బోయిగా జగమెరిగిన బాదంగీర్ సాయి (ఎ.వి.వి.ఎస్. మూర్తి) సారథ్యంలో ఈ వేడుకలు జరి గాయి. ముందుగా నవరస ఆర్ట్స్ థియేటర్స్ బాల నటీనటులు "సంక్షిప్త భారతం"(ఏక పాత్రల సమాహారం), చక్కని రీతిలో ప్రదర్శితమైంది. సుదీర్ఘానుభవ పాత్రికేయులు కళా సరిత్సాగరంఅయలసోమయాజుల జోగారావు రచించిన ఈ నాటిక దర్శకులు నవరస మూర్తి పర్యవేక్షణలో శ్రీమతి గంటి సీతామహాలక్ష్మి దర్శకత్వంలో తానే సూత్రధారిణిగా నటిస్తూ... వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రదర్శితమైంది. హైదరాబాద్ శ్రీరామ్ పాఠశాల విద్యార్థి గంటి సాయి శివ కార్తికేయ, శ్రియ, రీమా తన్మయి, విష్ణువర్ధన్ కుమార్! రియాన్స్, క్రిష్, డింపుల్ ధరణి నటించారు.

ధుర్యోధనుడు, కీచకుడు ద్రౌపది, శ్రీకృష్ణుడు, సంజయుడు, శకుని, కర్ణుడు పాత్రలను బాలలు తమ పరిధిలో ప్రశంసనీయంగ పోషించారు. తదుపరి అవార్డ్స్ సభ ప్రారంభమైంది. సీనియర్ పాత్రికేయులు ఎస్ .నాగేశ్వరరావు పురస్కార ప్రదాన వేడుకలను సమర్థవంతంగా నడిపిం చారు. రంగసాయి జీవనసాఫల్య పురస్కారం మాన్యశ్రీ తనికెళ్ళ భరణి, మాజీ శాసన సభ్యులు దాడి వీరభద్రరావు,మాజీ డెప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కళాభారతి ఎమ్.ఎస్ ఎన్. రాజు, పైడా కృష్ణప్రసాద్, లీడర్ సంపాదకలు వి. వి. రమణమూర్తి, డా.సూరపనేని విజయకుమార్, సంజయకిషోర్, సినీ హీరో ప్రియదర్శిని, దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ థియేటర్ అవార్డ్స్ గ్రహీతలు శ్రీ బుద్దాల వెంకట రామారావు, (తాడేపల్లి గూడెం), శ్రీ యస్. యమ్ భాషా, (నరసరావుపేట), శ్రీ వి.సతీష్, కుమార్ (హైదరాబాద్), చిరంజీవి బగాది రితీష్ చంద్ (విశాఖపట్నం), శ్రీమతి కె. మంగాదేవి, (పార్వతీపురం) వేదికను అలంకరించారు. మొదట జ్యోతి ప్రజ్వలన జరిగింది. "మహాప్రాణ దీపం" గీతాన్ని నవ్య (బాదంగీర్ సాయి కుమార్తె) డి. టి. యస్ రమేష్ గళ వాయిద్యం సమ్మేళనంలో పాడి సభను రంజించేశారు. దాడి సత్యనారాయణ గారు మాట్లాడుతూ బాదంగీరు సాయిగారి కృషిని కొనియాడారు. వి.వి. రమణమూర్తి గారు ఉపన్యసిస్తూ సాయి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, అతను ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. తనికెళ్ళ భరణి రచించిన "ఆటకదరా శివా" అనే పాటను గుర్తుచేసారు. బాలల నటనను అభినందించారు. విజయకుమార్ ప్రసంగిస్తూ అందరికి ప్రశంసలు అందజేసారు. పైడా కృష్ణప్రసాద్ తన మాటలలో తనికెళ్ళ భరణికి జీవన సాఫల్య అవార్డు ఇవ్వడం చాలా సముచితమైనదని భావించారు. కళాభారతి అధ్యక్షులు యం.యస్. యన్. రాజు తనికెళ్ళ భరణి గారి ఆధ్యాత్మిక సేవను తెలియజేసారు. సాయి కళాపోషణను కొనియాడారు. ఈ సందర్భంగా సాయి దంపతులను తనికెళ్ళ భరణి సత్కరించారు. రమణ మూర్తి గారు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసారు. దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ, అభినందన ప్రసంగం చేస్తూ తనికెళ్ళ భరణికి జీవన సాఫల్య పురస్కారం అందీయడం ఆనందం దాయకం అన్నారు. మాజీ శాసన సభ్యు లు దాడి వీరభద్రరావు బాదంగీర్ సాయి నాటకరంగ సేవలను కొనియాడారు. తనికెళ్ళ భరణి వంటి



అత్యున్నత వ్యక్తికి జీవన సాఫల్య పురస్కారమివ్వడం అభినందనీయమన్నారు. భరణీ గారికి "పద్మశ్రీ" అవార్డు రావాలని ఆకాంక్షించారు. శ్రీ సంజయ్ కిశోర్ మాట్లాడుతూ థియేటర్ అవార్డ్స్ ఇవ్వడం గొప్పవిషయమన్నారు. నాటకముపై సాయికున్న ఆసక్తిని చెప్పారు. ఈసందర్భంగా గతంలో పేరు తెచ్చుకున్న కళాకారిణి కుమారి గంట అంకిత తల్లితండ్రులు అపర్ణ చంద్రశేఖర్ లను భరణి సత్కరించారు. శ్రీమతి కె. మంగాదేవి "కలికీ రెక్కలు రాని పిల్లలను" పద్యాన్ని, చిరంజీవి రితీష్ కుమార్ "పెద్దన బోలు పద్యాలను ఆలపించి ఆహూతుల కరతాళ ధ్వనులందు కున్నారు. తనికెళ్ళ గారు మంగాదేవి గారిని సన్మానించారు. చలన చిత్ర దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ, నటుడు ప్రియదర్శి యూనిట్ తనికెళ్ళను సన్మానించారు. సంజయ్ కిశోర్ అవార్డు గ్రహీతలను సభకు పరిచయం చేశారు. తనికెళ్ళ నాటకరంగ కృషిని వివరించారు. సినీరం గంలో తనికెళ్ళ గారిది స్వచ్ఛమైన వ్యక్తిత్వమని అన్నారు. సంజయ్ కిశోర్ రచించిన "సావిత్రి" పుస్తకాలను అతిథులకందజేసారు. సినీ హీరో ప్రియదర్శి మాట్లాడుతూ తనికెళ్ళ భరణి వారు ఒక నటనా సంపదని, అతనే నాకు ఆదర్శమని, వారి నాటకములను చూచి నటన నేర్చుకున్నాన్నారు. పలువురు అభిమానులు తనికెళ్ళను సన్మానించారు. థియేటర్ అవార్డు గ్రహీతలకు తనికెళ్ళ భరణి పురస్కారాలను. అవార్డు గ్రహీతలు వారి స్పందనలు తెలియచేసారు. బాదంగీర్ సాయిని అభిమానులు ఘనంగా సన్మానించారు. సాయి మాట్లాడుతూ ఇది 675 వ కార్యక్రమమనియు ప్రేక్షకులే రాజపోషకులని తెలియజేస్తూ గత సురభి నాటకోత్సవాలను గుర్తు చేసుకున్నారు. జీవనసాఫల్య పురస్కార గ్రహీత మాన్య శ్రీ తనికెళ్ళ భరణి మాట్లాడుతూ ప్రేక్షకులు వెన్నంటి మనసున్నవారని మెచ్చుకున్నారు. ఇతర భాషలలో నాటకం గురించి గర్వపడేవాళ్ళు ఎక్కువని, తెలుగులో తక్కువని అభిప్రాయపడ్డారు. నీలకంఠేశ్వర శతకంలో పద్య భావాన్ని వివరిస్తూ అన్నిటికి పరమేశ్వర కృప మూలమని ఉద్ఘాటించారు.

నాటకం జేబు సాటిస్ఫేక్షన్ కాదని జాబు సాటిస్ఫేక్షన్ అని అన్నారు. రాళ్లపల్లి నాటక సేవలు గురించి, వివరిస్తూ అతని కష్టములను చూచి, ఖర్చులేని నాటకాలని వేయాలని కృషి చేసామన్నారు "కొక్కొరోకో" నాటక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైన విధానాన్ని తెలియజేసారు. గ్రోగ్రహణము నాటకం 11 పాత్రలని చెప్పారు. బాదంగీర్ సాయి నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని మెచ్చుకున్నారు. వరంగల్లులో తనకు డాక్టరేట్ వస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. చివరగా శివస్తుతిని పాడి ప్రసంగం ముగించారు. ఎన్. నాగేశ్వరరావు వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

## జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనకాపల్లి వైసీపీ నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్ , అనకాపల్లి జీవీఎంసి కార్పొరేటర్లు మందపాటి జానకిరామరాజు-సునీత, పీలా రాంబాబు-సౌజన్య, జాజుల రమేష్ -ప్రసన్న లక్ష్మి, కశింకోట మండలం నాయకులు మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు,భరత్ కుమార్ సోదరుడు మలసాల కుమార్ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు.. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేశారు. నియోజక వర్గంలో పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

# మన దేశం గురించి 35 నిజాలు

1. ప్రపంచంలో ఇంగ్లీష్ అత్యధికంగా మాట్లాడే రెండో దేశం భారత్. తొలి దేశం అమెరికా.

2. ప్రపంచంలోని రాజ్యాంగాల్లో ఇండియాదే అతి పెద్దది. 448 ఆర్టికల్స్, 25 భాగాలు, 12 షెడ్యూళ్లతో ఉంటుంది.

3. ఆసియా సింహాలను పరిరక్షిస్తున్న ఏకైక దేశం ఇండియానే.

4. ప్రపంచంలో అత్యధిక శాఖాహారులున్న దేశం కూడా మనదే. దాదాపు 40 శాతం భారతీయులు మాంసాహారం ముట్టరు.

5. ఇండియాలోని రోడ్లతో భూమి అంతటినీ 117 సార్లు చుట్టేయొచ్చు.

6. భారత సాఫ్ట్ వేర్ కంపెనీలు 90 దేశాలకు తమ ప్రొడక్టులను ఎగుమతి చేస్తాయి. అమెరికా సహా మరే దేశానికీ ఈ ఘనత దక్కలేదు.

7. మార్స్ పరిశీలనకు ఉపగ్రహాలను పంపేందుకు ఇతర దేశాలు వెచ్చించిన మొత్తంలో 75 శాతం తక్కువకే ఇస్రో విజయం సాధించింది.

8. యూఎస్, జపాన్ ల తరువాత సూపర్ కంప్యూటర్లను తయారు చేసిన, చేస్తున్న ఏకైక దేశం ఇండియానే.

9. 2014లో జరిగిన ఎన్నికల్లో ఇండియాలో ఓట్లు వేసిన వారి సంఖ్య 54 కోట్లు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల మొత్తం జనాభా కన్నా ఇదే అధికం.

10. మరో ఏడాది నాటికి ప్రపంచంలోని కార్మిక శక్తిలో 25 శాతం ఇండియా నుంచే వెళుతుందని అంచనా.

11. జాతీయ క్రీడ అంటూలేని దేశాల్లో ఇండియా ఒకటి

12. ఇండియాలో సుమారు 1000 భాషలున్నాయి. జాతీయ భాష కూడా లేదు. హిందీ, ఇంగ్లీష్ లు అధికార భాషలుగా గుర్తింపు పొందాయి.

13. అన్ని యూరోపియల్ భాషలకూ మూలమైన సంస్కృతం ఇండియాలో పుట్టిందే.

14. ప్రపంచ తొలి యూనివర్శిటీ క్రీస్తు పూర్వం 700 సంవత్సరాలకు ముందే ఇండియాలో మొదలైంది. అదే తక్షశిల. ఇక్కడ ప్రపంచ నలుమూలల నుంచి

10,500 మంది విద్యార్థులకు 60 సబ్జెక్టుల్లో బోధనలు సాగాయనడానికి ఆధారాలున్నాయి.

15. గతంలో భారత రూపాయి ఎన్నో దేశాల్లో అధికారిక కరెన్సీగా చలామణి అయింది. ఒమన్, దుబాయ్, కువైట్, బహ్రెయిన్, ఖతార్, కెన్యా, ఉగాండా, సీషల్స్, మారిషస్ దేశాలు అధికారిక కరెన్సీగా రూపాయిని వాడాయి.

16. ఇప్పటివరకూ జరిగిన ప్రపంచ స్థాయి పోటీల్లో ఓటమెరుగని జట్టుగా భారత కబడ్డీ జట్టు నిలిచింది. భారత కబడ్డీ ఆటగాళ్లు తామాడిన అన్ని వరల్డ్ కప్ పోటీల్లో విజేతలుగా నిలిచారు.

17. వరల్డ్ రికార్డులను క్రియేట్ చేయడంలో ప్రపంచంలో మూడో స్థానం మనది. తొలి రెండు స్థానాల్లో అమెరికా, బ్రిటన్ ఉన్నాయి.

18. ప్రపంచంలో బంగారాన్ని అత్యధికంగా వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా రెండవది.

19. ప్రపంచంలోనే సుగంధ ద్రవ్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం ఇండియానే.

20. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో అతిపెద్ద ప్రజల తరలింపును భారత్ చేపట్టింది. ఆ దేశాల్లో ఉన్న సుమారు 1.7 లక్షల మందిని 488 ఎయిర్ ఇండియా విమానాలు 59 రోజులు శ్రమించి దేశం దాటించాయి.

21. ఐక్యరాజ్యసమితి నిర్వహించే శాంతి దళాల్లో అత్యధికులు భారతీయులే.

22. గడచిన 1000 సంవత్సరాల్లో భారత్ స్వయంగా ఏ దేశంపైనా దాడి చేయలేదు.

23. 1896 వరకూ ప్రపంచానికి వజ్రాలను అందించిన ఏకైక దేశం ఇండియా మాత్రమే. కృష్ణా నది డెల్టా, ముఖ్యంగా ఇప్పటి హైద్రాబాద్,తెలంగాణ,కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే ప్రపంచ ప్రఖ్యాత వజ్రాలెన్నో లభించాయి.

24. చైనా, అమెరికాల తరువాత అతిపెద్ద సైనిక శక్తి మనదే.

25. ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే ప్లాట్ ఫాం ఖరగ్ పూర్ లో ఉంది. దీని పొడవు 2.773 కిలోమీటర్లు.

26. ప్రపంచంలో తొలిసారిగా పర్సనలైజ్డ్ స్టాంపులను అందించిన దేశం ఇండియానే.

27. ఇండియాలో రోజుకు 14,300 రైళ్లు తిరుగుతుండగా, అవి ప్రయాణించే దూరం చంద్రుడికి, భూమికి మధ్య ఉన్న దూరానికి మూడున్నర రెట్లు అధికం.

28. ప్రపంచంలో అత్యధికంగా సినిమాలు తీసే దేశం కూడా ఇండియానే.

29. ప్రపంచంలో అత్యంత పురాతన నగరం మనదేశంలోనే ఉంది. అదే వారణాసి.

30. ఇసియాలోనే అత్యంత పరిశుభ్ర గ్రామం మేఘాలయాలో ఉంది. దాని పేరు మౌలినాంగ్. ప్రపంచంలోనే అత్యధికంగా వర్షం పడే ప్రాంతమూ మేఘాలయాలో ఉంది. అదే చిరపుంజి. ఇక్కడ ప్రతియేటా సరాసరిన 467 అంగుళాల వర్షపాతం నమోదవుతుంది.

31. అత్యధిక విద్యార్థులు ఉన్న స్కూలు కూడా మనదే. లక్నోలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో ఏటా 45 వేల మంది విద్యను అభ్యసిస్తుంటారు.

32. పన్నెండేళ్లకు ఓసారి జరిగే గంగానది కుంభమేళాకు వచ్చే ప్రజల సంఖ్య అంతరిక్షం నుంచి కూడా కనిపించేంత ఎక్కువగా ఉంటుంది.

33. సంఖ్యాశాస్త్రాన్ని ఆర్యభట్ట కనుగొంటే, బ్రహ్మగుప్త సున్నా విలువ ప్రపంచానికి తెలిపారు.

34. ఆల్ జీబ్రా, త్రికోణమితిలను ప్రపంచానికి అందించింది ఇండియానే.

35. మానవ చరిత్రలో తొలి వైద్య విధానం 'ఆయుర్వేద'ను అందించింది ఇండియానే.

ఇవే కాదు, ఇంకెన్నో ఘనతలను ఇండియా సాధించింది, సాధిస్తూ ఉంది

## మహిళకుశస్త్ర చికిత్స చేస్ది కణితిని తొలగించిన డాక్టర్ నారాయణరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన కళ్యాణి నర్సింగ్ హెూమ్ వైద్యులు ప్రముఖ సర్జన్ కే కే వి ఏ నారాయణరావు అరుదైన శస్త్ర చికిత్స చేసి ఒక మహిళ కడుపునుండి పెద్ద కణితిని తొలగించారు. రాంబిల్లి మండలం కొట్టుబోలు గ్రామానికి చెందిన వెదురుల సంజీవిని 41 సంవత్సరాలు ఆమె కడుపులో నొప్పితో డాక్టర్ను సంప్రదించగా ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి గురువారం రాత్రి శస్త్ర చికిత్స చేసి ఆమె కడుపులో నుండి పెద్ద కణితి (ఫైబ్రోయేడ్ యుటే రస్).నీ తొలగించారు. ఈ కణితి విషయమై ఆమె పలువురు వైద్యులను సంప్రదించగా మందులతో నయమవుతుందని తెలపడంతో మందులు వాడింది. అయినప్పటికీ నయం కాకపోవడంతో డాక్టర్ నారాయణరావును సంప్రదించిగా పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స చేసి పెరిగిన కణితి నీ తొలగించారు. మెన్సస్ డేట్స్ ఎక్కువ రోజులు అయిన కడుపునొప్పి నడుము నొప్పి వచ్చిన 30 సంవత్సరాల పైబడిన వారు డాక్టర్లను సంప్రదిస్తే ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చని డాక్టర్ నారాయణరావు తెలిపారు.

## ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు అన్నారు. పార్వతిపురం మండలం రావికోన గ్రామంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, ఐఆర్పిడబ్ల్యూఏ, డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరం మిమ్స్ హాస్పిటల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ రావికోన వంటి మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అవశ్యమన్నారు. సీజనల్ వ్యాధులు, మలేరియా, చిన్నపిల్లల వ్యాధులు, మహిళల గర్భ కోశ వ్యాధులు తదితర వ్యాధుల పట్ల అవగాహన కలిగించడంతో పాటు వైద్య పరీక్షలు చేయడం ముదావహం అన్నారు. మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని - గిరిజనులు దీనిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. బాగా మరిగించి చల్లార్చిన నీళ్లు తాగాలని, నిల్వ ఆహార పదార్థాలు పదార్థాలు తినరాదని ఆయన సూచించారు. మలేరియా జ్వరాలపై దృష్టి పెట్టాలని తగు మందులు తీసుకొని జాగ్రత్తగా పడాలని ఆయన చెప్పారు. మలేరియా కు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో దోమలు భారీ పడకుండా దోమతెరలు అందజేయాలని జిల్లా వైద్య శాఖకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిపి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. రావి కోన, చందలింగి, కొత్తవలస, అడ్డూరు వలస, ఆర్కే బట్టీ వలస గ్రామాలకు చెందిన దాదాపు 250 మందికి వైద్య పరీక్ష నిర్వహించారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం శ్రీరాములు స్త్రీలకు హైజినిక్ కిట్లు, రేకులు పాడైపోయిన ఇల్లులకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి ఎన్ బి రావు ఆధ్వర్యంలో సుమారు 300 పులిహార ప్యాకెట్లు, డాక్టర్స్ కు వాటర్ బాటిల్స్ బిస్కెట్స్ టీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం జిల్లా అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి వాగ్దేవి, డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డా.టి జగన్మోహన్ రావు, డాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై వివేక్, జయప్రకాష్ బాబు, అడ్డూరవలస పి హెచ్ సి సిబ్బంది, రావి కోన సర్పంచ్ రామస్వామి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరావు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు డాక్టర్ భోగేశ్వరరావ్, డాక్టర్ దుర్గాప్రసాద్, ఎన్జీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషోర్, డాక్టర్ మధుసూదన్, నిమ్స్ పి ఆర్ ఓ శ్రీనివాసరావు, పార్వతిపురం డాక్టర్స్, నిమ్స్ డాక్టర్స్, ఐఆర్పి డబ్ల్యూ ఏ, డైరెక్టర్ ప్రకాష్, లైన్స్ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, స్థానిక స్కూలు హెడ్మాస్టరకు రామారావు, కాంతమ్మ తదితరులు హాజరయ్యారు.

## ఈ నెల 5 నుండి శ్రీమత్ మహాభారతం హరికథాయజ్ఞం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెంలో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం ముఖ మండపంలో ఈనెల 5వ తేదీ నుండి వచ్చేనెల మూడవ తేదీ వరకు తిరుపతి వాస్తవ్యురాలు హరికథా భాగవతారిణి వనారస విజయకుమారి శ్రీమత్ మహాభారతం హరికథాయజ్ఞం నిర్వహించబడుతుందని గౌరీ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సన్యాసినాయుడు బొడ్డేడ రామ సత్యనారాయణ తెలిపారు. హరికథ భాగవతాన్ని విజయ కుమారి హావభావాలతో నవరసభరితంగా అద్భుతంగా మహాభారతాన్ని గానం చేస్తారని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పట్టణ ప్రజలను వారి కోరారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి జిల్లాలో జరిగిన, జరుగుతున్న అధికారుల బదిలీలను తక్షణం నిలుపుదల చేయాలని ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాంగ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ (మెమో నెం. 6524/ ఇఎల్ఇసీఎస్.డి/ 2024/1) వెలువడ్డాక ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జులై 30 నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వచ్చిందన్నారు. అయితే ఎంసీసీ అమల్లోకి వచ్చాక ఈపీడీసీఎల్, జీవీఎంసీ తదితర ప్రభుత్వ శాఖల్లో బదిలీలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల కమిషన్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్, జిల్లా కలక్టర్‌లకు ఈ మెయిల్ ఫిర్యాదు చేశామని వెంకటరమణ చెప్పారు. అనంతరం ఆ వివరాలను ఆయన ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక మరికొన్ని శాఖల్లో ముందు తేదీలతో పరిపాలన సౌలభ్యం ముసుగులో బదిలీలు, పదోన్నతులు, జరిగాయన్నారు. బదిలీల వ్యవహారంలో ఆర్థిక లావాదేవీలు చోటుచేసుకున్నాయని సంబంధిత వర్గాల్లో జరుగుతున్న ప్రచారంపై తక్షణం సమగ్ర దర్యాప్తు చేయాలని వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈపీడీసీఎల్ ఉత్తర్వు (ఈపీడీసీఎల్ ఇఒఒ (హెచ్ఆర్‌డీ) ఆర్డీ నెం. 87/2024 తేది : 31-7-2024)ను అనుసరించి గొప్పు ప్రసాద్, పి.శ్రీదేవి, గొర్ల ప్రసాద్, ఎ.రఘునాథబాబులకు పదోన్నతులు కల్పించగా ఉన్నతాధికారులు జి.శ్యామ్‌బాబు, ఎల్. మహేంద్రనాథ్, ఎం.విజయ చాముండి, బి.రాజేశ్వరిలను ఆకస్మికంగా బదిలీలు చేశారన్నారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ నుంచి జీవీఎంసీలో అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తిని నియమించగా డిప్యూటేషన్‌పై గాజువాక జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వి.సన్యాశిరావును మాతృశాఖకు పంపించడం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమేనని కాంగ్రేగుల వెంకటరమణ ధ్వజమెత్తారు.

## హిట్ అండ్ రన్ బాధితులకు అవగాహన కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హిట్ అండ్ రన్ (గుర్తు తెలియని వాహనాలు డీకొన్న) కేసులలో బాధితులు పరిహారం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. కేశవనాయుడు తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన చాంబరులో రెవిన్యూ, పోలీసు అధికారులు, బాధితులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసులలో మరణించిన వారి కుటుంబీలకు రెండు లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి యాబదివేల రూపాయలు పరిహారం అందించబడుతుందని తెలిపారు. కావున వెంటనే క్లెయిం కొరకు ధరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. క్లెయిం చేసుకొను విధానంపై అవగాహన కల్పించారు. తరువాత వాహనం గుర్తించినట్లయితే ఇన్సూరెన్స్ కూడా క్లెయిం చేసుకొనవచ్చునని, చాలామంది బాధితులు ఇన్సూరెన్స్ క్లెయిం చేయుటకు వీలుపడదనే ఉద్దేశంతో హిట్ అండ్ రన్ కేసులలో భాదితులకు కేంద్రప్రభుత్వం అందించే పరిహారం క్లెయిం చేయుటకు ముందుకురావడం లేదని, ఇన్సూరెన్స్ క్లెయిం నకు, ప్రస్తుతం అందిస్తున్న పరిహారం నకు సంబంధం లేదని కావున హిట్ అండ్ రన్ కేసులలో బాధితులందరూ ఈ పరిహారం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారులు కె.హేమలత, వి.వి. రమణ, చినమేరంగి సి. ఐ. బి.మంగ రాజు, పార్వతీపురం టౌన్ ఎస్.ఐ. కె. ప్రయోగ మూర్తి పార్వతీపురం, టౌన్ ఎస్.ఐ. బి. సంతోషి, హిట్ అండ్ రన్ కేసులో చనిపోయిన కొమరాడ మండలం కోటిపాం గ్రామానికి చెందిన వేసముల ధర్మ చెల్లెలు వేసముల ప్రశాంతి, పార్వతీపురం పట్టణం వై.కె.ఎం. కాలనీ కి చెందిన చందక సూర్య ప్రకాష్ బార్య చందక రాజేశ్వరి పాల్గొన్నారు.

## తహసీల్దార్లు సమర్థవంతమైన సేవలు అందించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మండలాల్లో సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తహసీల్దార్లను ఆదేశించారు. తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమావేశం జరిగింది. రెవెన్యూ అంశాల పట్ల సానుకూలంగా స్పందించి మంచి పరిష్కారం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై ముఖ్యంగా భూసమస్యల పట్ల క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో సంభవించే విపత్తులు, ఇతర సమస్యలను ముందుగా గుర్తించే విధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి సమాచారం పక్కాగా కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్, భూ సేకరణ, గృహ నిర్మాణం, తదితర అంశాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పారిశ్రామిక తదితర అవసరాలకు జిల్లాలో లాండ్ బ్యాంక్ అవసరమని, అందుకు అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకట రమణ, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులకు 30 లక్షల మంజూరు ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిత్యం రద్దీగా ఉండే రోడ్లు గోతులమయమై పాదచారులు, వాహనదారులు రోడ్లపై ప్రయాణించాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది .గత ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖకు రహదారుల మరమ్మతులకు, మెయింటెనెన్స్ నిధులు కేటాయించక పోవడంతో అనకాపల్లి-చోడవరం రహదారి, అనకాపల్లి విశాఖపట్నం వెళ్లే రోడ్డు కానీ పూర్తిగా గుంతలు పడి దెబ్బ తిన్నాయి. ఈ పరిస్థితుల్లో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు ప్రతిపాదనలకే పరిమితమైన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకొచ్చి రోడ్లు ప్యాచ్ వర్క్ చేయడానికి 30 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించడం జరిగింది. తక్షణమే పనులు ప్రారంభించాలనిఅధికారులను ఆయన ఆదేశించారు.

## విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్స్ ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి అధ్యాపకులు, తెదేపా మండల అధ్యక్షులు పి. వేణుగోపాల్ నాయుడు, గొట్టపు వెంకటనాయుడు, టిడిపి నాయకులు బీ. రవికుమార్, గౌరునాయుడు , పెద పాపినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గ కేంద్రంలో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత కు అండగా నిలుస్తామన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యశించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు.

## 246 కేజీల గంజాయి స్వాధీనం , ఐదుగురు నిందితుల అరెస్ట్



### జిల్లా ఎస్పీ దీపిక

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని చీడికాడ , రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులలో మొత్తం.12,30,000-రూపాయల విలువ గల 246 కేజీల గంజాయిని అనకాపల్లి జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకుని 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఈకో స్టార్ పాసింజర్ వాహనం, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్ మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసులు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దరమే తమ లక్ష్యం అని అన్నారు. అక్రమ గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కేసులకు సంబంధించిన జిల్లా పోలీసులను ఎస్పీ దీపిక అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సిహెచ్.స్వామి నాయుడు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, చీడికాడ ఎస్సై జి.నారాయణరావు, రావికమతం ఎస్సై జి.ధనుంజయ నాయుడు, బుచ్చయ్యపేట ఎస్సై డి.ఈశ్వరరావు మరియు వారి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆముక్తమాల్యద - పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించే ఒక కథ

పూర్వం ఇద్దరు రాజులు యుద్ధానికి దిగారు. ఓడిన రాజు తన రాజ్యాన్ని వీడి, అడవుల్లోకి పారిపోయాడు. అక్కడే ఆధ్యాత్మిక చింతనతో కాలం గడుపుతున్నాడు.

గెలిచిన రాజు ఆ ఉత్సాహంతో యజ్ఞం తలపెట్టాడు. అనుకోకుండా, అక్కడ యాగధేనువు మరణించింది. అది అశుభ సూచన. యజ్ఞాన్ని ఎలా పూర్తి చేయాలో తెలియక ఆరాజు తికమక పడ్డాడు. నగర పురోహితుల్ని సంప్రదిస్తే- ఆ ధర్మసూక్ష్మం తెలిసినవాడు ఓడిపోయిన రాజేనని తేలింది.

ధర్మసంకటం నుంచి గట్టెక్కించగలవాడు ఆయనేనని నిశ్చయమైంది.

గెలిచిన రాజు ఏమాత్రం సందేహించకుండా ఓడిన రాజు వద్దకు వెళ్లి, యజ్ఞాన్ని పరిపూర్తి చేయాలని అర్థించాడు.

ఆయనా ఏ శషభిషలకూ తావు లేకుండా ధర్మనిర్ణయం కోసం ముందుకొచ్చాడు. శత్రువుకు సహకరించాడు. ఆ ఇద్దరు రాజులూ అర్షధర్మ నిర్వహణ విషయంలో అహంకారాల్ని త్యజించారు.

**వారి కథే-**

శ్రీకృష్ణదేవరాయల 'ఆముక్తమాల్యద' లోని 'ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం' సారాంశం.

సమాజం అనే ధర్మసౌధం పటిష్ఠంగా నిలిచేందుకు భారతీయ ప్రాచీన సాహిత్యం ఎంతగా తోడ్పడిందో, ఈ ఉదాహరణ చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

ఈ కథలో ఓడిన రాజు ఖాండిక్యుడు గెలిచినవాడు కేశిధ్వజుడు. కథ చివర గొప్ప మలుపు ఒకటుంది.

తన యజ్ఞ సంపూర్తికి సహకరించిన ఖాండిక్యుడికి గురుదక్షిణగా ఏది కావాలన్నా ఇస్తానని కేశిధ్వజుడు ప్రకటిస్తాడు. అది సంప్రదాయం.

ఓడిన రాజుకు ఓర్మి ఎంత ప్రధానమో- గెలిచిన రాజుకు సంయమనం, ధర్మ సంప్రదాయ పరిరక్షణ అంతే అవసరం.

ఈ అవకాశాన్ని చేజిక్కించుకున్న ఖాండిక్యుడు తాను కోల్పోయిన రాజ్యం తిరిగి గురుదక్షిణగా కావాలన్నా ఇచ్చేయడానికి కేశిధ్వజుడు సిద్ధపడతాడు.

ఇక్కడే ఓ చిత్రం చోటుచేసుకుంటుంది. రాజ్య సంపద అయాచితంగా వచ్చిపడుతున్నా ఖాండిక్యుడు కాదంటాడు! తనకు బ్రహ్మ జ్ఞానాన్ని బోధించాలని, అదే కేశిధ్వజుడి నుంచి తాను కోరుకునే గురుదక్షిణ అని ప్రకటిస్తాడు.

ఖాండిక్యుడి నిర్ణయం కేశిధ్వజుణ్ని విస్మయానికి గురిచేస్తుంది. ఆయన ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని అనిపిస్తుంది.

అప్పుడు ఖాండిక్యుడు అంటాడు- 'రాజ్యభోగాలు కేవలం భౌతిక సంపదలు. వాటిని కష్టంతో, శారీరక శ్రమతో సాధించుకోవాలి. అంతేగాని, అవి అయాచితంగా లభించాలని కోరుకోకూడదు. కష్టపడి సాధిస్తేనే, వాటి విలువ తెలుస్తుంది. నా కంటే బలవంతుడి చేతిలో ఓడిపోయాను. అందులో సిగ్గు పడాల్సింది ఏముంటుంది? తిరిగి పుంజుకొని ధర్మమార్గంలో, క్షాత్రంతో నా రాజ్యాన్ని నేను తిరిగి చేజిక్కించుకోవాలి. అది ఒప్పుతుంది గాని, దొడ్డిదారిన పొందితే పాపమవుతుంది' అని బదులిస్తాడు ఖాండిక్యుడు.

ఇలాంటి కథల్ని పిల్లలకు పాఠ్యాంశాలుగా నిర్ణయిస్తే, వారి బాల్యాన్ని అవి ధార్మిక పథంలోకి నడిపిస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి.

# ये सिस्टमैटिक फेल्योर नहीं – सुप्रीम कोर्ट



नई दिल्ली : नीट पेपर लीक मामले पर सुप्रीम कोर्ट ने फाइनल फैसला सुना दिया है। कोर्ट ने कहा कि सभी पक्षों की दलीलें सुनने के बाद हम इस नतीजे पर पहुंचे हैं कि यह एक सिस्टमैटिक फेलियर नहीं हैं। पेपर लीक का असर हजारीबाग और पटना तक ही सीमित है। हमने ढांचागत खामियों की ओर ध्यान दिया है। कोर्ट ने कहा कि एग्जाम देने वाले कैंडिडेट की पहचान सुनिश्चित करना, पेपर लीक को रोकने के लिए स्टोरेज के लिए SOP तैयार करना सरकार और एनटीए की जिम्मेदारी है।

**सुप्रीम कोर्ट ने कहा, श्यह कोई व्यवस्थित विफलता नहीं है, नीट पेपर लीक सिर्फ पटना–हजारीबाग तक सीमित है :**

अगर किसी की शिकायत का निवारण सुप्रीम कोर्ट के फैसले से नहीं हुआ है तो वो हाईकोर्ट जा सकता है। हमारा निष्कर्ष है कि पेपर लीक सिस्टमैटिक नहीं है। कोर्ट ने आगे कहा कि पेपर लीक व्यापक स्तर पर नहीं हुआ है। NTA को आगे के लिए ध्यान रखना चाहिए। हम NEET की दोबारा परीक्षा की मांग को खारिज कर रहे हैं।

सुनवाई के दौरान कोर्ट ने एनटीए को परीक्षा कराने के तौर–तरीके बदलने के लिए कहा है। कोर्ट ने कहा कि एजेंसी प्रश्न पत्र बनाने से लेकर परीक्षा खत्म हो जाने तक कठोर जांच सुनिश्चित करे। प्रश्न पत्रों के संचालन, आदि की जांच के लिए एक एसओपी बनाई जाए। पेपर को ट्रांसपोर्ट कराने के लिए खुले ई–रिक्शा के बजाय रियल टाइम लॉक वाले बंद वाहनों का उपयोग किया जाना चाहिए। इसके अलावा प्राइवेसी लॉ को भी ध्यान में रखा जाए ताकि अगर कोई गड़बड़ी हो तो उसे पकड़ा जा सके। इलेक्ट्रॉनिक फिंगरप्रिंट्स की रिकॉर्डिंग, साइबर सुरक्षा की व्यवस्था रखें ताकि डेटा को सेक्योर किया जा सके।

नई दिल्ली : नीट पेपर लीक मामले पर सुप्रीम कोर्ट ने फाइनल फैसला सुना दिया है। कोर्ट ने कहा कि सभी पक्षों की दलीलें सुनने के बाद हम इस नतीजे पर पहुंचे हैं कि यह एक सिस्टमैटिक फेलियर नहीं हैं। पेपर लीक का असर हजारीबाग और पटना तक ही सीमित है। हमने ढांचागत खामियों की ओर ध्यान दिया है। कोर्ट ने कहा कि एग्जाम देने वाले कैंडिडेट की पहचान सुनिश्चित करना, पेपर लीक को रोकने के लिए स्टोरेज के लिए SOP तैयार करना सरकार और एनटीए की जिम्मेदारी है।

**सुप्रीम कोर्ट ने कहा, श्यह कोई व्यवस्थित विफलता नहीं है, नीट पेपर लीक सिर्फ पटना–हजारीबाग तक सीमित है :**

अगर किसी की शिकायत का निवारण सुप्रीम कोर्ट के फैसले से नहीं हुआ है तो वो हाईकोर्ट जा सकता है। हमारा निष्कर्ष है कि पेपर लीक सिस्टमैटिक नहीं है। कोर्ट ने आगे कहा कि पेपर लीक व्यापक स्तर पर नहीं हुआ है। NTA को आगे के लिए ध्यान रखना चाहिए। हम NEET की दोबारा परीक्षा की मांग को खारिज कर रहे हैं।

सुनवाई के दौरान कोर्ट ने एनटीए को परीक्षा कराने के तौर–तरीके बदलने के लिए कहा है। कोर्ट ने कहा कि एजेंसी प्रश्न पत्र बनाने से लेकर परीक्षा खत्म हो जाने तक कठोर जांच सुनिश्चित करे। प्रश्न पत्रों के संचालन, आदि की जांच के लिए एक एसओपी बनाई जाए। पेपर को ट्रांसपोर्ट कराने के लिए खुले ई–रिक्शा के बजाय रियल टाइम लॉक वाले बंद वाहनों का उपयोग किया जाना चाहिए। इसके अलावा प्राइवेसी लॉ को भी ध्यान में रखा जाए ताकि अगर कोई गड़बड़ी हो तो उसे पकड़ा जा सके। इलेक्ट्रॉनिक फिंगरप्रिंट्स की रिकॉर्डिंग, साइबर सुरक्षा की व्यवस्था रखें ताकि डेटा को सेक्योर किया जा सके।

# पीवी सिंधु पेरिस ओलंपिक से बाहर हो गईं



पीवी सिंधु से काफी उम्मीदें हैं कि वह पेरिस ओलिंपिक में मेडल जीतेंगी। इस बार सभी को हैट्रिक की उम्मीद थी। लेकिन सिंधु हार गईं। वह लड़ी और हार गयी। वह क्वार्टर तक पहुंचे बिना ही ओलंपिक से घर चली गईं। गुरुवार को बैडमिंटन महिला एकल के प्रीक्वार्टर में उन्हें चीन की हे बिन जियाओ ने 19–21, 14–21 से बुरी तरह हराया।

सिंधु ने पहला गेम जीतने का मौका गंवा दिया। इसके बाद वह आगे नहीं बढ़ पाईं। मैच की शुरुआत में सिंधु 1–5 से पीछे थीं। उन्होंने दोबारा कितनी भी कोशिश की, प्रतिद्वंद्वी ने उन्हें बढ़त लेने का मौका नहीं दिया। लेकिन स्कोर 19–19 से बराबर होने पर सिंधा को अच्छा मौका मिल गया। लेकिन इससे प्रतिद्वंद्वी को दो अंक मिल गये। नतीजा ये हुआ कि गेम हारना पड़ा। बढ़त लेने की खुशी में बिन जियानो ने दूसरे गेम में अपना दमखम दिखाया।

13–5 की बढ़त : सिन्धु नदी को पार करना कठिन हो गया। प्रतिद्वंद्वी ने उसी गति से खेला।

हालाँकि सिंधु ने इस चरण में तीन अंक बनाए, लेकिन उनके प्रतिद्वंद्वी ने दो अंक जीते और फाइनल में सिंधु ने बिन जियाओ को हराकर कांस्य पदक जीता।

# वल्लभनेनी वंषी की गिरफ्तारी की तैयारी?



खबर है कि गन्नावरम के पूर्व विधायक वल्लभानेनी वंशी की गिरफ्तारी के लिए ज़मीन तैयार कर ली गई है। पुलिस ने उसे गन्नावरम टीडीपी कार्यालय पर हमले में 1 आरोपी के रूप में शामिल किया है। फिलहाल वंशी अपने परिवार वालों के साथ हैदराबाद में रह रही हैं। खबर है कि उसे गिरफ्तार करने के लिए तीन विशेष टीमें पहले ही हैदराबाद जा चुकी हैं। वहीं दूसरी ओर खबरें हैं कि वंशी ने अमेरिका छोड़ दिया है।

## एमएलसी तीनमार मल्लन्ना की अपील



पुलिस विभाग से जुड़े मुद्दों पर काउंसिल में आवाज उठाने वाले एमएलसी तीनमार मल्लन्ना ने पुलिस की ओर से सरकार से कांस्टेबल, होम गार्ड, एसआई, सीआई स्तर के अधिकारियों की समस्याओं पर गौर करने की अपील की। उनके पास अपनी समस्याओं पर सवाल उठाने का मौका नहीं है। साथ ही, एमएलसी तीनमार मल्लन्ना ने परिषद से पूछा कि टीएसपीएससी, सिविल, एआर के प्रति सरकार का क्या रवैया है और उन्हें अलग–अलग नहीं देखा जा रहा है, लेकिन यह बेहतर होगा। एक विभाग के रूप में शामिल हुए।

# तितिद्रे. अन्नप्रसाद में गुणवत्ता पर विशेष ध्यान




तिरुमलारू तिरुमला तिरुपति देवस्थानम के कार्य निर्वहन अधिकारी श्यामल राव ने कहा कि उन्होंने चावल के प्रसाद की गुणवत्ता पर विशेष ध्यान दिया है। दलाली प्रथा को रोकने के लिए विशेष उपाय किए गए हैं। उन्होंने तिरुमला की अन्नामय्या बिल्डिंग में आयोजित डायल युवर ईओ कार्यक्रम में बात की है। उन्होंने कहा कि जुलाई में 22.33 लाख श्रद्धालुओं ने श्रीवरी का दर्शन किया। श्रद्धालुओं की भीड़ को देखते हुए श्रीवरी दर्शन टिकट सीमित कर दिए गए उन्होंने कहा कि श्रीवरी दर्शन टिकट केवल 1000 जारी किए जाते हैं बताया गया कि पहले सर्व दर्शन टोकन 1.07 लाख प्रति महीने में जारी किए जाते हैं। जुलाई महीने में 1.47 लाख सर्वदर्शन टोकन जारी किए गए।

# सिंहाचलम मंदिर को 2 लाख रुपये का दान



सिंहाचलम : विशाखापट्टनम के विशालाक्षी नगर के एन. नागेश्वर राव के परिवार ने श्री सिम्हाद्रीनाथ नित्य अन्नप्रसाद योजना के लिए एक लाख 116 रुपये और स्वामी के चंदन प्रसाद के लिए एक लाख रुपये का दान दिया। दानदाताओं ने मंदिर के कार्यकारी अधिकारी श्रीनिवास मूर्ति को चेक के रूप में दान दिया। पुजारियों और वैदिक विद्वानों ने दानदाताओं का विशेष दर्शन कर उन्हें आशीर्वाद दिया। अधिकारियों ने शेष वस्त्र और प्रसाद को दानदाताओं को सौंप दिया।

## सिम्हाद्री नाथ मंदिर के विकास के लिए सर्वश्रेष्ठ प्रयास करेंग – गंटा



विशाखापट्टनम : भीमिली के पूर्व मंत्री गंटा श्रीनिवास राव ने कहा कि सिम्हाद्रि नाथ दुनिया के सबसे गौरवशाली व्यक्ति हैं, वराह और नरसिम्हा अवतारों का संयोजन, सिम्हाचलम श्री वराहलक्ष्मी नृसिम्हास्वामी। इस हद तक, सिम्हाचलम देवस्थानम के न्यासी बोर्ड के पूर्व सदस्य, विशाखा अंतर्राष्ट्रीय हवाई अड्डा सलाहकार बोर्ड के सदस्य और राष्ट्रीय पत्रकार संघ के सचिव, गंटला श्रीनुबाबू ने शुक्रवार को गंटा से मुलाकात की। इस अवसर पर, श्रीनुबाबू ने सिम्हाद्रि नरसिम्हा स्तोत्र मंजरी की एक पुस्तक प्रस्तुत की जिसमें सिम्हाद्रि नाध की कविता गानामृत शामिल है। श्रीनु बाबू ने बताया कि इस पुस्तक में कई विशेष विशेषताएं हैं जिन्होंने मुदुम्बई के कार्यों को बहुत प्रसिद्ध बना दिया है। श्रीनु बाबू ने गंटा को सूचित किया कि जो लोग उनका जाप करेंगे, जो उनकी पूजा करेंगे और जो लोग उन्हें सुनेंगे उन्हें भी बहुत पुण्य मिलेगा। श्रीनु बाबू ने कहा कि यह पुस्तक विशेष है क्योंकि गानमृत कविता कई महिमा और कई भजन देती है जो कठिन समय में मन को शांत करती है। यह उन्हें श्री वैष्णव महासभा द्वारा दिया गया था। इस अवसर पर गंटा श्रीनिवास राव ने कहा कि वह सिम्हाद्री नाथ मंदिर के विकास के लिए अपना सर्वश्रेष्ठ प्रयास करेंगे।

# अमरावती इमारत का निरीक्षण



अमरावती : आईआईटी हैदराबाद की टीम ने अमरावती इमारत का निरीक्षण किया। आईआईटी हैदराबाद के विशेषज्ञों की टीम ने आंध्र प्रदेश की राजधानी अमरावती में विधानसभा सदस्य एवं विधान परिषद सदस्य भवन परिसरों का निरीक्षण किया। बाद में आईआईटी प्रोफेसर सुब्रमण्यम और मुनव्वर बाशा ने मीडिया को बताया कि इमारत की ताकत और क्षमता निर्धारित करने में कुछ और समय लगेगा। भावनाओं की वर्तमान तिथि जमा वर्षा जल का प्रभाव निर्माण सामग्री की अध्ययन स्थिति का आकलन किया जाना चाहिए। हम उनकी तकनीकी जांच कर सरकार को रिपोर्ट देंगे। यह स्पष्ट नहीं है की रिपोर्ट आने में कितना समय लगेगा। हम यथाशीघ्र सरकार सी आर डी ए को रिपोर्ट उपलब्ध कराने का कोशिश करेंगे।

## वाइसीपी शासन काल के दौरान अवैध रेत खनन पर सर्वोच्च न्यायालय में जांच

विशाखापट्टनम : नई दिल्ली से प्राप्त सूचना के तहत वाईएसआर कांग्रेस पार्टी शासन काल के दौरान आंध्र प्रदेश में अवैध रेत खनन मामले पर सर्वोच्च न्यायालय में जांच हुई। आंध्र प्रदेश सरकार केंद्रीय और पर्यावरण विभाग ने इस मुद्दे

## अनाकापल्ली जिला पुलिस ने गांजा जब्त किया

अनाकापल्ली जिला पुलिस ने चीडिकाडा और रविकमाथम पुलिस थाना क्षेत्रों के तहत 2 मामलों में 12,30,000 रुपये मूल्य का 246 किलोग्राम गांजा जब्त किया और 5 आरो.

पियों को गिरफ्तार किया और इको स्टार यात्री वाहन, एक ऑटो, एक मोटरसाइकिल और मोबाइल फोन जब्त किए। जिला पुलिस इस मौके पर जिले के एसपी ने अधिकारियों को बधाई दी और प्रशस्ति पत्र सौंपे।एसबी डीएसपी श्री बी. अप्पाराव, अनाकापल्ली सब डिवीजन डीएसपी श्री एस. अप्पलाराजू, के. कोटपाडु सर्कल इंस्पेक्टर बी.सीएच. स्वामी नायडू, कोठाकोटा सर्कल इंस्पेक्टर एल. अप्पलानायडू, चीडिकाडा एसएसआई जी.नारायण राव, रविकमाथम एसएसआई जी. धनुंजय नायडू, बुचेय्यापेट एसएसआई डी.ईश्वर राव और उनके स्टेशन स्टाफ ने भाग लिया।

## पिंगलि वेंकट सुब्बैया जयंती

आपका झंडा देश के लिए एक एजेंडा है
तुम्हें चावल नहीं खिलाया जाता, तुम्हारा पेट भर जाता है।
आसमान भरा हुआ है
मुव्वन्नेला झंडा..
ये वही पिंगली एजेंडा है.राष्ट्रीय ध्वज के डिजाइनर
इस महान देश के लिए अद्भुत झंडा देना
भविष्यवाणी धन्यवाद..
कांग्रेस का सच्चा कार्यकर्ता..असुवु बेसिनतादा भूखा
ये हम हैं
आदर्श छोटी गाड़ी!
रोजगार के रूप में राजनीति
आज की पीढ़ी बदल गई है..
पिंगली ही जानता है वन्दे मातरम..
दर्पण के रूप में साँप भंग वर्तमान..
पिंगली आदर्श शुद्ध राजनीति का पैमाना..!
एक सैनिक के रूप में लड़ो..
प्रेराकुदै संग्राम
वेंकैया ने अथक परिश्रम किया
यह अंतिम चरण में भूख से भी
लड़ने की लड़ाई है..
बेचारा चचेरा भाई..
चेहरा हर नेता गिद्ध है महान अतीत..
सरकारों की जागरूकता..
शासकों को शुभकामनाएँ..
सब कुछ खत्म हो गया..
क्रुंगी स्वयं..
पिंगली की सांसें फूल गईं..



क्या तुम्हें भूल जाना है?
नये युग के शासक
आपको श्रद्धांजलि..
झंडे को उठाना
रहे हमारा कहते हैं
हमारा स्वराज्य युग
उस झंडे का डिजाइनर
वेंकैया को दे दिया
बेहाल गरीबी है नजराना!
ताज महल अद्भुत है
पत्थर ढोने वाले मजदूर
क्या आप पसीना जानते हैं?
पिंगली द्वारा निर्मित
जेंदा चिरंजीवी.. वह अब अमर है..
जीवित रहते हुए.. दुखी प्राणी..!
ऐसे महापुरुष की जयंती और पुण्य तिथि की सरकार को कोई परवाह नहीं है
इस मामले में .. हर शासक.. हे आषाढ़भूति!

# సమత కళాశాలలో మెగా జాబ్ మేళా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో స్థానిక సమత కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిరాకిల్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్ డైరెక్టర్ సేల్స్ నాగ్ మడ గారు మాట్లాడుతూ ఈ జాబు మేళ వల్ల కంప్యూటర్ కోర్స్ మరియు మేనేజ్మెంట్ కోర్సులు చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఉపాధి లభిస్తుందని తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చిన సమత కళాశాల డీన్ & కరస్పాండెంట్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర గారికి అభినందనలు తెలియజేశారు. తదనంతరం కళాశాల డైరెక్టర్ మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా మా కళాశాలలో జరగడం వల్ల మా విద్యార్థులకు మరియు వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, దీనివలన విద్యార్థులకు ఇంటర్వ్యూ అనుభవం కూడా వస్తుందని సూచించారు. ఈ జాబ్ మేళాలో సమత కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ కళ్యాణ్ భరత్, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. 150 మంది విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఇందులో 12 మంది కి జాబ్ ఆఫర్ లెటర్స్ ఇచ్చారు మరియు 24 మంది ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్ అయ్యారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి సమత కాలేజీ మేనేజ్మెంట్ మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సింహాద్రి నాథుడు అత్యంత మహిమాన్వితుడు

## గంటాకు సింహాద్రి నారసింహ స్తోత్ర మంజరి పుస్తకం బహుకరించిన గంట్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచంలోనే వరాహ, నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ప్రత్యేకతని సింహాద్రి నాథుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు శుక్రవారం గంటాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సింహాద్రి నాథుడికి చెందిన పద్య గానామృతంతో కూడిన సింహాద్రి నారసింహ స్తోత్ర మంజరి పుస్తకాన్ని గంటాకు గంట్ల శ్రీనుబాబు బహుకరించారు. ఈ పుస్తకంలో ముడుంబై వారి రచనలు అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందాయని అనేక ప్రత్యేకతలు ఉన్నాయని శ్రీను బాబు వివరించారు.వీటిని గాత్రం చేసిన వారికి, వీటిని ఆధారం గా పూజలు చేసుకున్న వారికి, విన్న వారికి కూడా ఎంతో పుణ్యఫలం లభిస్తుందని శ్రీనుబాబు గంటాకు తెలియజేశారు. ఈ పుస్తకంలో పద్య గానామృతం ఎన్నో మహిమలు విశేషాలు తెలియజేస్తుందని కష్టకాలంలో మనసుకు ప్రశాంతత చేకూర్చే అనేక స్తోత్రాలు ఈ పుస్తకం ప్రత్యేకత అని శ్రీను బాబు తెలియచేసారు.. ఇది తనకు శ్రీ వైష్ణవ మహా సభ ద్వారా ఇవ్వడం జరిగింది అన్నారు.. సింహాద్రి నాథుడు కు చెందిన మంచి పుస్తకం అందించిన గంట్ల శ్రీను బాబును గంటా అభినందించారు. సింహాద్రి నాథుడి దేవస్థానం అభివృద్ధికి తాను తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని గంటా శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రపంచ ఆదివాసీల దినోత్సవం రోజున 100% ఉద్యోగాలు గిరిజనులకే నని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఆదివాసీల దినోత్సవం రోజున 100% ఉద్యోగాలు గిరిజనులకే నని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయులు డిమాండ్ చేశారు, శుక్రవారం డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఆదివాసుల హక్కుల దినోత్సవంగా ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని అంటూ ఆగస్టు 9న జీవో నెంబర్ 3 ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు అంతేకాకుండా జంబ్రల్ డిఎస్సి వల్ల గిరిజన నిరుద్యోగులకు పూర్తిగా ఒరిగేది ఏమి లేదని అందుకోసం ట్రైబల్ స్పెషల్ డిఎస్సి భర్తీకి చర్యలు తీసుకుంటూ ప్రకటన చేయాలని అన్నారు.ఇదిగాక ఇప్పటికే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి కూటమిగా చంద్రబాబు మద్దతు ఇచ్చి ఉన్నారని దేశవ్యాప్తంగా ఆదివాసులను అడవి నుంచి దూరం చేసేటటువంటి నూతన అటవీ చట్టాలను కేంద్రం తీసుకొస్తున్నదని దానిపైన ఆదివాసులకు న్యాయం చేస్తూ గిరిజన వ్యతిరేక అటవీ చట్టాన్ని ఏవిధంగా వ్యతిరేకిస్తారో ప్రకటన చేయాలని, హైడ్రో పవర్ ప్రాజెక్టు లాంటి గిరిజనులని ముంచేసే ప్రాజెక్టులు అదానికి కట్టపెట్టే చర్యలకు ఇదివరకే వ్యతిరేకిస్తూ పోరాడుతున్నామని దానిపైన ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతానికి గతంలో కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయలేదని ఈ బడ్జెట్లో ఎక్కువ కేటాయించమని చెప్పుకుంటున్నారని అది కూడా పూర్తిస్థాయిలో ఖర్చుపెడతారని నమ్మకం లేదన్నారు ఆ విషయంలో గిరిజనులకు కేటాయించిన నిధులను పైసా తో సహా సక్రమంగా ఖర్చు పెట్టేలా చంద్రబాబు హామీ ఇవ్వాలని అన్నారు ఇంకోపక్క పోలవరం నిర్వాసితులు సుమారు రెండున్నర లక్షల మంది కి ప్రభుత్వం ఇప్పటివరకు పునరావశం కల్పించలేదని ఏ విధమైన సహకారాలు ఇవ్వలేదని తక్షణమే పోలవరం బాధితులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యాలు లేక మౌలిక సదుపాయం లేక చిన్నచిన్న అనారోగ్య కారణాలతో గిరిజనలు చనిపోతున్నారని వాటిని అధిగమించడానికి సమగ్రమైన ప్లాన్ ఏం చేస్తారో కూడా ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి బహిరంగంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు అంతేకాకుండా ఈ ఆగస్టు 9న జరగ ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఉన్న నేపథ్యంలో ఆగస్టు 8వ తారీఖున ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరులో రాష్ట్ర సదస్సు ఉంటుందని దానికి ఆదివాసి అధికారి రాష్ట్రీయ మంచి జాతీయ చైర్మన్ భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆ సదస్సులో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పై రానున్న రోజుల్లో ఏం చేయాలి అన్న కార్యాచరణ రూపొందించనున్నామని తెలియజేశారు అంతేకాకుండా తొమ్మిదో తారీఖున ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా వాడవాడలా గిరిజనులు నిరుద్యోగ యువత అన్ని వర్గాల గిరిజనులందరూ కలిసి పండగ వాతావరణం లో ఆగస్టు 9న ఆదివాసుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతి గర్వించదగ్గ మహనీయుడు పింగళి వెంకయ్య -ఎంఈఓ -2 జయప్రద



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత జాతి గర్వించే మహనీయుడు పింగళి వెంకయ్య అని భీమిలి మండల విద్యాశాఖాధికారిణి-2 ఏ జయప్రద అన్నారు.జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలు శుక్రవారం భీమిలి, తగరపువలసల్లో జరిగాయి. తగరపువలస పరిధి బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ -2 పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె పింగళి వెంకయ్య చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. భీమిలి లో : స్థానిక జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్) లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న డైట్ అధ్యాపకులు నాగేశ్వరరావు పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూజాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య తెలుగువారు కావడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఆ మహనీయున్ని ఆదర్శం గా తీసుకోవాలని ఆయన ఛాత్రోపధ్యాయిలను కోరారు. కార్యక్రమం లో అధ్యాపకులు గొట్టేటి రవి సుధాకర్, సోమయాజులు, మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వెంకుపాలెంలో తల్లిపాల వారోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం శుక్రవారం నాడు అనకాపల్లి మండలం లో గల అనకాపల్లి ఐసీడీస్ ప్రాజెక్టులో తగరంపూడి సెక్టారులో వెంకుపాలెం సచివాలయంలో తల్లిపాల వారోత్సవాలలో తల్లిపాలు విశిష్టతపై అవగాహన కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమం జరుపుట కొరకు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, గ్రామస్తులు అందరిని హాజరు పరిచి వారికి బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది అని , ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించవలెనని ,ఇతర ద్రవ పదార్థాలు పట్టరాదని వివరించి తదుపరి ర్యాలీ నిర్వహించి ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు జరిపారు.






# ప్రైవేటు పాఠశాలల్లో మరుగుదొడ్లను తనిఖీ చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో మరుగుదొడ్లను తనిఖీ చేయాలని "ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ వంగల దాలి నాయుడు కోరారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ పి. దామోదర రావును కలిసి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇటీవల పలువురు విద్యార్థులు యూరినల్ ఇన్ఫెక్షన్ కు గురైనట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఫిర్యాదు చేశారన్నారు. యూరినల్ ఇన్ఫెక్షన్ గురైన విద్యార్థుల మెడికల్ రిపోర్టులు కూడా తమకు అందజేశారు అన్నారు. ఈ విషయమై విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే సరైన సమాధానము లేదని వారు ఆవేదన చెందారన్నారు. కనీసం తల్లిదండ్రులని మరుగుదొడ్లు చూసేందుకు కూడా అనందించట్లేదని తమకు తెలిపారన్నారు. తక్షణమే ఉన్నత స్థాయి విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాల మరుగుదొడ్లను తనిఖీ చేసి ఆ తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్నారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగిస్తూ వారి తల్లిదండ్రుల పట్ల పాఠశాల సిబ్బంది ప్రవర్తించిన తీరుపై దర్యాప్తు చేయాలన్నారు. తక్షణమే పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లపై తనిఖీ చేయాలన్నారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే పుస్తకాలు యూనిఫామ్ తదితరువాటి ధరలు కూడా అధికంగా వసూలు చేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. కాబట్టి వాటిపై కూడా తక్షణమే తనిఖీలు చేపట్టాలన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో ఫీజులు వివరాలు వస్తువుల ధరల వివరాలతో కూడిన ధరలు పట్టిలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏ డి కి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఏడీ దామోదర రావు మాట్లాడుతూ తక్షణమే డిప్యూటీ డీఈఓ ను ఇన్స్పెక్షన్ కు పంపిస్తామని హామీ ఇచ్చారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.